అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :48 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ గురువారం- 20 - నవంబర్- 2025

## విశాఖపట్నం సమీపంలో ఎక్స్‌ప్రెస్ రైలుకు తప్పిన ప్రమాదం

పెందుర్తి రైల్వే స్టేషన్ సమీపంలో ఘటన

విద్యుత్ లైన్ పనులు జరుగుతుండగా పక్కకు ఒరిగిన స్తంభం

పైలట్ అప్రమత్తమై రైలు నిలిపివేయడంతో తప్పిన ప్రమాదం

స్తంభం ఒరిగిన ఘటనలో పలువురికి గాయాలు



విశాఖపట్నం : విశాఖపట్నం సమీపంలో టాటానగర్ ఎక్స్‌ప్రెస్ రైలుకు పెను ప్రమాదం తప్పింది. పెందుర్తి రైల్వే స్టేషన్ సమీపంలోకి రాగానే, విద్యుత్ లైన్ పనులు జరుగుతుండగా ఒక కరెంట్ పోల్ ఒక్కసారిగా పక్కకు ఒరిగింది. అదే సమయంలో ఆ ట్రాక్‌పైకి టాటానగర్ ఎక్స్‌ప్రెస్ వస్తుండటంతో, లోకో పైలట్ అప్రమత్తంగా వ్యవహరించి రైలును నిలిపివేశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. మిగతా..2లో

## ఈసీపై ఆరోపణలు.. రాహుల్ గాంధీకి 272 మంది ప్రముఖుల లేఖ

లేఖపై సంతకం చేసిన వారిలో రిటైర్డ్ న్యాయమూర్తులు,

మాజీ అధికారులు, సైనికాధికారులు, రాయబారులు

సొంత రాజకీయాల కోసం ఆధారాలు లేని ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం

అధికారులపై బెదిరింపులకు పాల్పడుతున్నారని లేఖలో పేర్కొన్న ప్రముఖులు



ఢిల్లీ : భారత ప్రజాస్వామ్యం, దాని మూల స్తంభాలపై దాడి జరుగుతోందంటూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి 272 మంది ప్రముఖులు లేఖ రాశారు. ఓట్ల చోరీ జరుగుతోందని కేంద్ర ఎన్నికల సంఘంపై రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేస్తున్న నేపథ్యంలో ఆయన విధానాలను విమర్శిస్తూ ఈ లేఖ వెలువడింది. ఈ లేఖపై 16 మంది రిటైర్డ్ న్యాయమూర్తులు, 123 మంది మాజీ అధికారులు, 133 మంది మాజీ సైనికాధికారులు, 14 మంది మాజీ రాయబారులు సంతకాలు చేశారు. ప్రజాస్వామ్యం, మిగతా..2లో

### 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం

## కొనుగోళ్లే లక్ష్యం




- రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లు ముమ్మరంగా చేస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.
- రైతులు కష్టించి పండించిన ప్రతి గింజను కొంటామని స్పష్టం చేశారు.

కృష్ణా జిల్లా, నవంబర్ 19: జిల్లాలో మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యటించారు. మంత్రి కొల్లు రవీంద్రతో కలిసి మచిలీపట్నంలో ధాన్యం సేకరణను నాదెండ్ల పరిశీలించారు. సుల్తానగరంలోని సీతారామాంజనేయ రైస్ మిల్లును సందర్శించారు. ధాన్యం మిల్లింగ్, లోడింగ్ ను పరిశీలించి అధికారులకు మంత్రి నాదెండ్ల మనోహర్ పలు సూచనలు చేశారు. మిగతా..2లో

### అన్నదాత నిధులు విడుదల చేసిన చంద్రబాబు...

## రైతుల ఖాతాల్లోకి నేరుగా జమ అయిన నిధులు

### అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ రెండో విడత నిధులు విడుదల

- రాష్ట్రంలోని 47 లక్షల మంది రైతులకు రూ.3,200 కోట్లు కేటాయింపు
- ఒక్కో రైతు ఖాతాలో రూ.7 వేల చొప్పున జమ చేసిన ప్రభుత్వం
- రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అందిస్తున్న ఈ ఆర్థిక సహాయం రైతులకు పెట్టుబడి ఖర్చులకు అండగా నిలుస్తుందని ప్రభుత్వం



అమరావతి : ఆంధ్రప్రదేశ్ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం కింద రెండో విడత నిధులను ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేశారు. కడప జిల్లా పర్యటనలో భాగంగా పెండ్లిమర్రిలో ఏర్పాటు చేసిన ప్రజావేదిక నుంచి ఆయన ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని 47 లక్షల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ.3,200 కోట్లు జమ అయ్యాయి. కడప జిల్లా కమలాపురం నియోజకవర్గంలోని పెండ్లిమర్రిలో పర్యటించిన సీఎం చంద్రబాబు, తొలుత 'మన గ్రోమోర్' ఎరువుల కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ స్థానిక రైతులతో కాసేపు ముచ్చటించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభ నుంచి నిధులను విడుదల చేశారు. ఈ పథకం కింద అర్హులైన మిగతా..2లో

### పుట్టపర్తి సత్యసాయి బాబా శతజయంత్యుత్సవాలు

## పాల్గొన్న చంద్రబాబు, పవన్

భూమిపై మనం చూసిన దైవ స్వరూపం సత్యసాయి బాబా అని కొనియాడిన చంద్రబాబు

ఆధ్యాత్మిక తేజస్సు, విశ్వప్రేమ ఉన్న మహానుభావుడని పేర్కొన్న పవన్



అమరావతి: విశ్వశాంతి, సర్వమానవ సంక్షేమమే సత్యసాయి బాబా మార్గమని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. భూమిపై మనకు తెలిసిన మనం చూసిన దైవస్వరూపం ఆయనని కొనియాడారు. పుట్టపర్తిలో నిర్వహించిన సత్యసాయి శత జయంత్యుత్సవాల్లో కార్యక్రమాన్ని ఉద్దేశించి చంద్రబాబు ప్రసంగించారు. మానవసేవే మాధవసేవ అని సత్యసాయి నమ్మి ఆచరించారని చంద్రబాబు పేర్కొన్నారు. మిగతా..2లో

### హిడ్మా కోరితే నేనే సరెండర్

## చేయించేవాడిని




- హిడ్మాను చంపి ఎన్‌కౌంటర్ అంటున్నారు... ఎమ్మెల్యే కూనంనేని సంచలన ఆరోపణ
- మావోయిస్టు ఎన్‌కౌంటర్లపై న్యాయపోరాటం చేస్తామని వెల్లడి
- దండకారణ్యంలోని ఖనిజాల కోసమే ఈ హత్యలు అని ఆరోపణ

### షేక్ హసీనా అప్పగింతకు భారత్ విముఖత...

## బంగ్లాదేశ్ కీలక నిర్ణయం

- షేక్ హసీనాకు మరణశిక్ష విధించిన ట్రైబ్యునల్
- రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేసేలా సన్నాహాలు చేపట్టిన బంగ్లాదేశ్
- బంగ్లాదేశ్ మీడియాలో వార్తలు




ఢిల్లీ: బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాను అప్పగించాలని బంగ్లాదేశ్ ఇంటర్‌పోల్‌ను ఆశ్రయించాలని భావిస్తోంది. మానవత్వం మరిచి తీవ్ర నేరాలకు పాల్పడ్డారన్న కేసులో షేక్ హసీనాకు బంగ్లాదేశ్ అంతర్జాతీయ క్రైమ్ ట్రైబ్యునల్ మరణశిక్ష విధించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఆమెను తమకు అప్పగించాలని యూనస్ ప్రభుత్వం కోరుతున్నప్పటికీ భారత్ విముఖత చూపిస్తోంది. ఈ మేరకు బంగ్లాదేశ్ విదేశాంగ శాఖ చర్యలు తీసుకుంటున్నట్లు వార్తలు వస్తున్నాయి.

## నేను చిన్నప్పుడే తమిళం నేర్చుకుని ఉండాల్సింది

### కోయంబత్తూరులో ప్రధాని మోదీ

- కోయంబత్తూరు సభలో ప్రధాని మోదీ భావోద్వేగం
- పీఎం కిసాన్ నిధులు విడుదల
- తమిళ భాషను ప్రశంసించిన ప్రధాని



ఢిల్లీ : తాను చిన్నతనంలోనే తమిళ భాష నేర్చుకుని ఉండాల్సింది అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. తమిళనాడులోని కోయంబత్తూరులో బుధవారం జరిగిన దక్షిణ భారత సేంద్రియ రైతుల సదస్సులో ఆయన ఈ వ్యాఖ్య చేశారు. ఓ రైతు నాయకుడి తమిళ ప్రసంగం తనను ఎంతగానో ఆకట్టుకుందని, మిగతా..2లో

### సౌదీ మృతుల కుటుంబ సభ్యుల కోసం ప్రత్యేక విమానం ఏర్పాటు చేయాలి




- సౌదీ బాధితుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత
- ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఆదుకోవాలని డిమాండ్
- ప్రకటించిన ఎక్స్‌గ్రేషియా వెంటనే అందించాలని విజ్ఞప్తి

హైదరాబాద్ : సౌదీ అరేబియాలో జరిగిన దురదృష్టకర ఘటనలో మరణించిన వారి కుటుంబాలను ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఈరోజు పరామర్శించారు. హైదరాబాద్ జిర్రా నటరాజ

### గురువారం నాడు నితీశ్ కుమార్ ప్రమాణస్వీకారం...

## హాజరుకానున్న ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్

బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘనవిజయం

మరోసారి సీఎంగా నితీశ్ కుమార్

గురువారం నాడు పాట్నాలో ప్రమాణస్వీకారం

ఏపీ ప్రభుత్వ పెద్దలకు ఆహ్వానం



బీహార్ ముఖ్యమంత్రిగా నితీశ్ కుమార్ రేపు ప్రమాణ స్వీకారం చేయనుండగా, ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ హాజరుకానున్నారు. ఈ మేరకు అధికారికంగా ప్రకటన విడుదలైంది. ఇటీవల జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో నేషనల్ డెమొక్రటిక్ అలయన్స్ (ఎన్డీఏ) కూటమి ఘన విజయం సాధించిన నేపథ్యంలో నితీశ్ కుమార్ మరోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడుతున్నారు. ఈ కార్యక్రమానికి హాజరు కావాలని ఏపీ నాయకత్వానికి ఆహ్వానం అందింది. ఎన్డీఏ కూటమిలోని పక్షాల మధ్య బలమైన రాజకీయ సంబంధాలకు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సహకార స్ఫూర్తికి ఇది నిదర్శనమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. షెడ్యూల్ ప్రకారం, ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ గురువారం ఉదయం 8 గంటలకు ఉండవల్లిలోని హెలిప్యాడ్ నుంచి బయలుదేరతారు. ఉదయం 10:20 గంటలకు పాట్నాలోని గాంధీ మైదానంలో జరిగే ప్రమాణ స్వీకార వేదికకు చేరుకుంటారు. కార్యక్రమం ముగిశాక మధ్యాహ్నం 12:30 గంటలకు పాట్నా నుంచి తిరుగు ప్రయాణమై, మధ్యాహ్నం 2:55 గంటలకు తిరిగి ఉండవల్లి హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. బీహార్‌లో ఎన్డీఏ విజయంపై చంద్రబాబు ఇప్పటికే హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ వికసిత భారత్ దార్శనికతపై ప్రజలకు విశ్వాసం కొనసాగుతోందని ఆయన పేర్కొన్నారు. నితీశ్ కుమార్‌కు ఫోన్ చేసి అభినందనలు తెలిపిన చంద్రబాబు, డబుల్ ఇంజిన్ సర్కార్‌పై బీహార్ ప్రజలు మరోసారి నమ్మకం ఉంచడం సంతోషకరమని 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. కాగా, బీహార్ ఎన్నికల ప్రచారంలో నారా లోకేశ్ కూడా పాల్గొని, రాష్ట్ర అభివృద్ధికి డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అవసరమని ప్రజలను కోరిన విషయం తెలిసిందే.

### జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ ఎలా గెలిచిందో

## రేవంత్‌రెడ్డి అంతరాత్మకు తెలుసు




- తెలంగాణ భవన్‌లో బుధవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, ఇన్‌చార్జీలతో సమావేశం
- కాంగ్రెస్, బీజేపీ ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడ్డాయని ఆరోపించారు.

హైదరాబాద్: జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎలా గెలిచిందో రేవంత్‌రెడ్డి అంతరాత్మకు తెలుసునని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. తెలంగాణ భవన్‌లో బుధవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, ఇన్‌చార్జీలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ మంత్రులు తన్నీరు హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు, మాగంటి సునీత హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, కార్యకర్తల కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలకు సంబంధించి చర్చించారు.

మొదటి పేజీ తరువాయి

## అన్నదాత నిధులు విడుదల చేసిన చంద్రబాబు...
## రైతుల ఖాతాల్లోకి నేరుగా జమ అయిన నిధులు

ప్రతి రైతు ఖాతాలో రూ.7 వేల చొప్పున జమ అయినట్లు అధికారులు తెలిపారు. ఇదే సమయంలో, ఈ పథకంలోని కేంద్ర ప్రభుత్వ వాటా అయిన పీఎం కిసాన్ సమ్మాన్ నిధి నిధులను ప్రధాని నరేంద్ర మోదీ తమిళనాడులోని కోయంబత్తూర్ నుంచి విడుదల చేశారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అందిస్తున్న ఈ ఆర్థిక సహాయం రైతులకు పెట్టుబడి ఖర్చులకు అండగా నిలుస్తుందని ప్రభుత్వం పేర్కొంది. అప్పట్లోనే అన్ని ఏర్పాట్లను చేశారు. అలాంటి సేవా తత్పరత ఆయనది. సచిన్ తెందూల్కర్‌తో పాటు ఎంతో మంది ప్రముఖులను ఆయన ప్రభావితం చేశారు. వారిలో ఐఏఎస్‌లు కూడా ఉండటం గమనార్హం. భవిష్యత్తులో సత్యసాయి స్ఫూర్తిని కొనసాగిస్తామని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. "అత్యంత వెనుకబడిన అనంతపురం జిల్లాలో సత్యసాయిబాబా జన్మించడం ప్రత్యేకమైన ఆనందాన్ని కలిగిస్తోంది. విదేశాల్లో చాలా మంది సత్యసాయి భక్తులను నేను చూశాను. సామాన్యుడికి తాగునీరు అందివ్వాలని సత్యసాయి ఎప్పుడూ ఆలోచించేవారు. ఆధ్యాత్మిక తేజస్సు, విశ్వప్రేమ ఉన్న మహానుభావుడు సత్యసాయిబాబా. సచిన్ తెందూల్కర్‌తో పాటు ఎంతో మంది ప్రముఖులను ఆయన ప్రభావితం చేశారు. భవిష్యత్తులో సత్యసాయి స్ఫూర్తిని కొనసాగిస్తాం"

## నేను చిన్నప్పుడే తమిళం నేర్చుకుని ఉండాల్సింది

కానీ అది పూర్తిగా అర్థం కాకపోవడంపై కొంత అసంతృప్తి వ్యక్తం చేశారు. సదస్సులో రైతు నాయకుడు పీఆర్ పాండియన్ తమిళంలో ప్రసంగించారు. అనంతరం మాట్లాడిన ప్రధాని మోదీ, "పాండియన్ ప్రసంగం తమిళంలో ఉండటం వల్ల అద్భుతంగా ఉంది. కానీ, అది నాకు పూర్తిగా అర్థం కాలేదు. ఇది చూశాక, చిన్నప్పుడే నేను తమిళం నేర్చుకుని ఉంటే బాగుండేదనిపించింది" అని పేర్కొన్నారు. ప్రధాని వ్యాఖ్యలకు సభకు హాజరైన రైతుల నుంచి పెద్దయెత్తున చప్పట్లు లభించాయి. పాండియన్ ప్రసంగాన్ని తనకు హిందీ లేదా ఇంగ్లీషులోకి అనువదించి ఇవ్వాలని గవర్నర్ ఆర్.ఎన్. రవిని కోరినట్లు తెలిపారు. ఇదే వేదికపై నుంచి ప్రధాని మోదీ 'పీఎం కిసాన్ సమ్మాన్ నిధి' తాజా విడత నిధులను విడుదల చేశారు. "ఈ రోజు, దేశవ్యాప్తంగా రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ.18,000 కోట్లు జమ చేశాం. ఈ పథకం కింద ఇప్పటివరకు రూ.4 లక్షల కోట్లకు పైగా నేరుగా రైతులకు అందించాం" అని వెల్లడించారు. వస్త్ర పరిశ్రమకు పేరుగాంచిన కోయంబత్తూరు, ఇప్పుడు ప్రకృతి వ్యవసాయంలో నాయకత్వ స్థానంలో నిలవడం గర్వకారణమని ప్రధాని ప్రశంసించారు. అనంతరం, సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శనను సందర్శించి, రైతులతో ముచ్చటించారు. కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకం ద్వారా ఈ ఏడాది రైతులకు రూ.10,000 కోట్ల ప్రయోజనం చేకూరిందని, పశుపోషకులు, మత్స్యకారులు కూడా లబ్ధి పొందుతున్నారని తెలిపారు. మూడు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సులో సాంకేతిక సమావేశాలు, ప్రదర్శనలు ఉంటాయి.

## విశాఖపట్నం సమీపంలో ఎక్స్‌ప్రెస్ రైలుకు తప్పిన ప్రమాదం

ఈ ఘటనలో విద్యుత్ స్తంభం పక్కకు ఒరిగిపోవడంతో అక్కడ పని చేస్తున్న నలుగురు కార్మికులు గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ కారణంగా రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. రైల్వే శాఖ వెంటనే స్పందించి పునరుద్ధరణ పనులు చేపట్టింది.

## షేక్ హసీనా అప్పగింతకు భారత్ విముఖత...
## బంగ్లాదేశ్ కీలక నిర్ణయం

గత సంవత్సరం దేశం విడిచిన షేక్ హసీనా, మాజీ హోంమంత్రి అసదుజ్జమాన్ ఖాన్‌లపై రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేయాల్సిందిగా ఇంటర్‌పోల్‌ను అభ్యర్థించడానికి బంగ్లాదేశ్ ప్రాసిక్యూటర్ గాజీ తమీమ్ సన్నాహాలు చేస్తున్నారని బంగ్లాదేశ్ దినపత్రిక 'ది ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్' నివేదించింది. పరారీలో ఉన్న ఇద్దరు నిందితులపై రెడ్ నోటీసులు జారీ చేయాలని కోరుతూ ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ ఇదివరకే ఇంటర్‌పోల్‌కు అరెస్టు వారెంటుతో పాటు దరఖాస్తు సమర్పించినట్లు బంగ్లాదేశ్ మీడియాలో వార్తలు వచ్చాయి. గత సంవత్సరం జరిగిన రిజర్వేషన్ల ఆందోళనలు హింసాత్మకంగా మారిన నేపథ్యంలో షేక్ హసీనా బంగ్లాదేశ్ నుంచి వచ్చి ఢిల్లీలో గుర్తు తెలియని ప్రాంతంలో ఉంటున్నట్లు తెలుస్తోంది.

## హిడ్మా కోరితే నేనే సరెండర్ చేయించేవాడిని

ఢిల్లీ : మావోయిస్టు నేత హిడ్మాను చంపి, దానిని ఎన్‌కౌంటర్‌గా చిత్రీకరిస్తున్నారని తెలంగాణ సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సంచలన ఆరోపణలు చేశారు. మావోయిస్టులపై జరుగుతున్న ఎన్‌కౌంటర్లను తక్షణమే నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. బుధవారం హైదరాబాద్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ ఎన్‌కౌంటర్లపై న్యాయ విచారణ జరిపించాలని కోరారు. "హిడ్మా కోరి ఉంటే నేనే స్వయంగా డీజీపీకి సరెండర్ చేయించేవాడిని. కానీ అతన్ని చంపేసి ఎన్‌కౌంటర్ అంటున్నారు" అని కూనంనేని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మావోయిస్టుల పక్షాన న్యాయపోరాటం చేస్తామని, ఈ అంశంపై చర్చించేందుకు గురువారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు జరిపి సమస్యలు తెలుసుకోవాలి కానీ, ఇలా చంపడం సరికాదని విమర్శించారు. 2026 మార్చి నాటికి మావోయిజం లేకుండా చేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా చెప్పడాన్ని తప్పుబట్టారు. "ఇదేమైనా యుద్ధమా?" అని ప్రశ్నించారు. దండకారణ్యంలోని విలువైన ఖనిజ సంపద కోసమే ప్రభుత్వం మావోయిస్టులను లక్ష్యంగా చేసుకుని హతమారుస్తోందని ఆయన ఆరోపించారు. ఏకపక్ష కాల్పులను కూడా బండి సంజయ్ ఎన్‌కౌంటర్‌గా చెప్పడం దారుణమని మండిపడ్డారు. హింసను వీడి, శాంతియుత పరిష్కారాల దిశగా ప్రభుత్వం అడుగులు వేయాలని కూనంనేని సూచించారు.

## 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లే లక్ష్యం

అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ముమ్మరంగా ధాన్యం కొనుగోళ్లు చేస్తున్నామని తెలిపారు. 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. 4 వేల రైతు సహాయ కేంద్రాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామన్నారు. 17 వేల మంది సిబ్బంది ధాన్యం కొనుగోళ్లలో సేవలు అందిస్తున్నారని చెప్పారు. 30 వేల ట్రాన్స్ పోర్ట్ వెహికల్స్‌ను వినియోగిస్తున్నామని.. 6.50 కోట్ల గోనె సంచులను అందుబాటులో ఉంచామన్నారు. కృష్ణా జిల్లాలో ఇప్పటి వరకు 38 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. రైతుల్లో నమ్మకం కలిగే విధంగా 4 గంటల్లోనే చెల్లింపులు చేస్తున్నామన్నారు. దీని వల్ల రైతులను దళారీ వ్యవస్థను కాపాడగలుగుతున్నామని వెల్లడించారు. అకాల వర్షాల బారి నుంచి ధాన్యాన్ని కాపాడుకునేందుకు టార్పాలిన్లు కూడా అందుబాటులోకి తెచ్చామన్నారు. రైతు ఆరుగాలం కష్టించి పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.

## సౌదీ మృతుల కుటుంబ సభ్యుల కోసం
## ప్రత్యేక విమానం ఏర్పాటు చేయాలి

నగర్‌లోని బాధితుల ఇళ్లకు వెళ్లి, కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ కష్టకాలంలో వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, సౌదీ ఘటన అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రభుత్వం తక్షణమే స్పందించి, బాధితుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. మృతుల కుటుంబ సభ్యులు సౌదీ అరేబియాకు వెళ్లాల్సిన అవసరం ఉన్నందున, వారి కోసం ప్రభుత్వం ప్రత్యేక విమానాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. అంతేకాకుండా, ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిన ఎక్స్‌గ్రేషియా సహాయాన్ని వీలైనంత త్వరగా బాధితుల కుటుంబాలకు అందజేయాలని కవిత విజ్ఞప్తి చేశారు. బాధితులకు అవసరమైన సహాయం అందించడంలో ఎలాంటి జాప్యం జరగకూడదని ఆమె అన్నారు.

## మహిళల ఆత్మగౌరవానికి కోటి చీరలు

అది ఇందిరమ్మకే సాధ్యమైందని గుర్తుచేశారు. పాకిస్థాన్‌తో భారతదేశానికి యుద్ధం జరిగిన సమయంలో ధీటుగా నిలబడి ఎదుర్కొన్న ధీశాలి ఇందిరమ్మ అని కీర్తించారు. దేశానికి బలమైన నాయకత్వం అందించిన ఘనత ఇందిరాగాంధీదని ప్రశంసించారు. ఇందిరమ్మ స్ఫూర్తితో తమ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. మహిళలకు పెట్రోల్ బంకులు ఇచ్చి ప్రోత్సహించామని వివరించారు. ఆర్టీసీలో వెయ్యి బస్సులకు మహిళలను యజమానులుగా చేశామని పేర్కొన్నారు సీఎం రేవంత్‌రెడ్డి.

### ఆడబిడ్డల పేరుతోనే ఇందిరమ్మ ఇళ్లు..

'మా ప్రభుత్వంలో మహిళల సంక్షేమంతో పాటు ఆర్థిక ఉన్నతి కలిగించే కార్యక్రమాలు చేపట్టాం. ఆడబిడ్డల పేరుతోనే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నాం. రాజకీయాల్లోనూ మహిళలకు తగిన ప్రాధాన్యం కల్పించాం. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులుగా చేయాలని లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తున్నాం. తెలంగాణ ఆడబిడ్డలకు ప్రభుత్వం తరపున సారె పెట్టి గౌరవించాలని భావించాం. అందుకే కోటి మంది ఆడబిడ్డలకు కోటి చీరలు పంపిణీ చేయాలని నిర్ణయించాం. ఇందిరమ్మ జయంతి రోజున ప్రారంభించిన ఈ కార్యక్రమం డిసెంబర్ 9వ తేదీ వరకు గ్రామీణ ప్రాంతాల్లో పంపిణీ చేస్తాం. అలాగే, మార్చి 1వ తేదీ నుంచి 8వ తేదీ మహిళా దినోత్సవం వరకు పట్టణ ప్రాంతాల్లో అందజేస్తాం. ఈ విషయంలో మహిళలు ఆందోళన చెందొద్దు.. ప్రతీ ఆడబిడ్డకు చీరను అందిస్తాం. మొదటి విడతలో 65 లక్షల చీరలు పంపిణీ చేస్తాం. చీరల ఉత్పత్తికి సమయం పడుతున్న నేపథ్యంలో రెండు విడతలుగా చీరలను పంపిణీ చేస్తున్నాం. మహిళా మంత్రులు, మహిళా ఎమ్మెల్యేలు, మహిళా అధికారులు ఇందిరమ్మ చీర కట్టుకోవాలి. మీరే బ్రాండ్ అంబాసిడర్‌గా మారి ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని చాటాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు.

## పుట్టపర్తి సత్యసాయి బాబా శతజయంత్యుత్సవాలు - పాల్గొన్న చంద్రబాబు, పవన్

మొదటి పేజీ తరువాయి

ప్రపంచమంతా ప్రేమను పంచిన మహానుభావుడు సత్యసాయి బాబా అని తెలిపారు. విదేశాలకు వెళ్తే చాలా మంది ఆయన గురించి చెప్పేవారు. దాదాపు 1600 గ్రామాల్లో 30 లక్షల మందికి తాగునీరు అందించారు. 102 విద్యాలయాలు నెలకొల్పారు. ఎన్నో వైద్యాలయాలు స్థాపించారు. సత్యసాయి చూపిన మార్గంలో ముందుకెళ్లాలి: అంతేకాకుండా దాదాపు 140 దేశాల్లో 200 కేంద్రాల్లో సత్యసాయి ట్రస్ట్ సేవలందిస్తోందని చంద్రబాబు తెలియజేశారు. ట్రస్ట్‌కు 7లక్షల మందికి పైగా వాలంటీర్లు ఉన్నారు. ప్రభుత్వాల కంటే వేగంగా సత్యసాయి స్పందించేవారు. ఆయన ప్రేమ సిద్ధాంతాన్ని మనమంతా అర్థం చేసుకోవాలి. సత్యసాయి చూపిన మార్గంలో ముందుకెళ్లాలని సీఎం చంద్రబాబు అన్నారు.



బాబా శతజయంత్యుత్సవాల్లో పాల్గొన్న చంద్రబాబు, పవన్

"మానవసేవే మాధవసేవ అని సత్యసాయి నమ్మి ఆచరించారు. దాదాపు 140 దేశాల్లో 200 కేంద్రాల్లో సత్యసాయి ట్రస్ట్ సేవలందిస్తోంది. దాదాపు 1600 గ్రామాల్లో 30 లక్షల మందికి తాగునీరు అందించారు. భూమిపై మనకు తెలిసిన మనం చూసిన దైవస్వరూపం సత్యసాయి. ఆయన ప్రేమ సిద్ధాంతాన్ని మనమంతా అర్థం చేసుకోవాలి.సత్యసాయి చూపిన మార్గంలో అందరూ ముందుకెళ్లాలి". -చంద్రబాబు,సీఎం విదేశాల్లో సైతం సత్యసాయి భక్తులను చూశానన్న పవన్: ప్రపంచానికి వెలుగులిచ్చే అరుదైన, ఆధ్యాత్మిక శక్తి సత్యసాయి అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. అత్యంత వెనకబడిన అనంతపురం జిల్లాలో ఆయన పుట్టడం ప్రత్యేకమైన ఆనందాన్ని కలిగిస్తోందని పేర్కొన్నారు. విదేశాల్లో చాలా మంది సత్యసాయి భక్తులను చూశానని పవన్ పేర్కొన్నారు. ఆధ్యాత్మిక తేజస్సు, విశ్వప్రేమ ఉన్న మహానుభావుడని పవన్ వెల్లడించారు. సామాన్యుడికి తాగునీరు అందివ్వాలని సత్యసాయి ఆలోచించారని పవన్ గుర్తు చేశారు. జల్‌జీవన్ మిషన్ తరహాలో ఆయన

## ప్రకృతి వ్యవసాయంలో గ్లోబల్ హబ్‌గా భారత్

### తమిళనాడు పర్యటనలో ప్రధాని మోదీ- 21వ విడుత పీఎం కిసాన్ నిధులను విడుదల

ఢిల్లీ : ప్రకృతి వ్యవసాయంలో భారత్ ప్రపంచానికి హబ్‌గా మారుతుందని ప్రధాని నరేంద్ర మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. ఇది స్వదేశీ విధానమని, సంప్రదాయంగా వస్తోందని మోదీ వివరించారు. రైతులు ఏడాదికి ఒక ఎకరం చొప్పున క్రమంగా ప్రకృతి వ్యవసాయం వైపు మారాలని పిలుపునిచ్చారు. అలాగే రైతులు చేతులెత్తి తమ టవల్?ను ఊపుడం చూస్తే బిహార్? గాలులు తన కంటే ముందే తమిళనాడులో వీచినట్లుగా ఉందని అన్నారు. తమిళనాడులోని కోయంబత్తూర్‌లో పర్యటించిన ప్రధాని మోదీ, పీఎం- కిసాన్ 21వ విడత నిధులను విడుదల చేశారు. దీంతో దేశవ్యాప్తంగా రైతుల ఖాతాల్లో పీఎం కిసాన్ నిధులు జమకానున్నాయి. 'వాతావరణ మార్పులు, నేల సారం సమస్యలకు ప్రకృతి వ్యవసాయం, పంటల మార్పిడే పరిష్కారం. అధిక రసాయనాలు, పురుగుమందుల వాడకంతో నేలసారం బాగా దెబ్బతింటోంది. మిల్లెట్స్ సూపర్ ఫుడ్. వాటిని రైతులు సాగు చేయాలి. గత 11 ఏళ్లలో వ్యవసాయ రంగంలో భారీగా మార్పులు జరిగాయి. వ్యవసాయ ఎగుమతులు దాదాపు రెండింతలయ్యాయి. వ్యవసాయాన్ని ఆధునికత దిశగా తీసుకెళ్లేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. రైతులకు సహాయం చేయడానికి అన్ని మార్గాలను విస్తృతంగా ప్రారంభించింది. రాబోవు సంవత్సరాల్లో భారత




వ్యవసాయ రంగంలో అనేక భారీ మార్పులను చూడనున్నాం. ప్రకృతి వ్యవసాయానికి అంతర్జాతీయ హబ్‌గా మారే దిశలో భారత్ పయనిస్తోంది. మన జీవవైవిధ్యం కొత్త రూపు సంతరించుకుంటోంది. దేశ యువత వ్యవసాయాన్ని ఆధునికమైన, విస్తృతి కలిగిన అవకాశంగా చూస్తున్నారు. దీనివల్ల దేశ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింతగా బలపడుతుంది.' అని ప్రధాని మోదీ అన్నారు. దక్షిణ భారత సహజ వ్యవసాయ సమ్మిట్‌ను అద్భుతంగా నిర్వహించినందుకు తమిళనాడు రైతులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు ప్రధాని మోదీ. 'ప్రదర్శనను చూశా. అనేక మంది రైతులతో మాట్లాడే అవకాశం వచ్చింది. మెకానికల్ ఇంజినీరింగ్, పిహెచ్‌డీ పూర్తి చేసి వ్యవసాయం చేస్తున్నవారు, నాసా నుంచి బయటకు వచ్చి వ్యవసాయం చేస్తున్నవార. అందరూ యువతను శిక్షణ ఇస్తున్నారు. ఈ కార్యక్రమానికి రాలేకపోయి ఉంటే నా జీవితంలో చాలా విషయాలు కోల్పోయే ఉంటాను. ఇక్కడికివచ్చి ఎంతో నేర్చుకున్నాను. తమిళనాడు రైతుల ధైర్యానికి, మార్పును స్వీకరించే శక్తికి సెల్యూట్ చేస్తున్నా' అని ప్రధాని మోదీ అన్నారు. అంతకుముందు కోయంబత్తూర్‌లో పర్యటించిన ప్రధాని మోదీ తొలుత రోడ్ షో నిర్వహించారు. అనంతరం దక్షిణ భారతదేశ ప్రకృతి వ్యవసాయ సదస్సును ఆయన ప్రారంభించారు. సదస్సులో స్టాళ్లను పరిశీలించిన మోదీ, రైతులు తయారు చేసిన వివిధ ఉత్పత్తులు, పండించిన పంటలను పరిశీలించారు. స్థానిక రైతులతో మాట్లాడిన ఆయన ప్రకృతి వ్యవసాయం గురించి ఆరా తీశారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో పీఎం కిసాన్ 21వ ఇన్‌స్టాల్‌మెంట్ నిధులను ప్రధాని విడుదల చేశారు. 2019 ఫిబ్రవరి 24న పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం ప్రారంభమైంది. ఈ పథకం కింద దేశవ్యాప్తంగా కోట్లాది రైతులకు లబ్ధి చేకూరుతోంది. ఇప్పటి వరకు 20 విడతల్లో నిధులు విడుదలయ్యాయి. రూ.3.70 లక్షల కోట్లకు పైగా నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశారు. భూమి వివరాలు పోర్టల్‌లో నమోదై ఉండి, బ్యాంకు ఖాతా ఆధార్‌తో లింక్ అయి ఉన్న రైతులకు ఈ పథకం ప్రయోజనాలు అందుతున్నాయి.

## ఈసీపై ఆరోపణలు.. రాహుల్ గాంధీకి 272 మంది ప్రముఖుల లేఖ

మొదటి పేజీ తరువాయి

దాని పునాదులపై దాడి జరుగుతోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. సొంత రాజకీయ ప్రయోజనాల కోసం నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ఆ లేఖలో పేర్కొన్నారు. మహారాష్ట్ర, హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందని రాహుల్ గాంధీ ఆరోపించారని గుర్తు చేశారు. ఆధారాలు లేని ఆరోపణలు చేయడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగులను బెదిరిస్తున్నారని వారు ఆరోపించారు. అయితే, ఈ విషయంపై రాహుల్ గాంధీపై ఎలాంటి అధికారిక ఫిర్యాదు నమోదు కాలేదని తెలిపారు. ప్రతిపక్ష నాయకుడు ఎన్నికల కమిషన్‌పై పదేపదే దాడి చేస్తూ, ఓట్ల చోరీకి సంబంధించి తన వద్ద అణుబాంబు లాంటి ఆధారాలు ఉన్నాయని చెబుతూ నమ్మశక్యం కాని, అభ్యంతరకర భాషను ఉపయోగిస్తున్నారని వారు విమర్శించారు. ఈసీలో కింది స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు ఎవరినీ వదిలిపెట్టబోమని బెదిరింపులకు పాల్పడటం సరికాదని వారు ఆ లేఖలో పేర్కొన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను విమర్శించడాన్ని వారు ఖండించారు. ఎస్ఐఆర్?పై ఈసీ ఇప్పటికే వివరణ ఇచ్చిందని, సుప్రీంకోర్టు కూడా దీనిపై మార్గదర్శకాలు జారీ చేసిందని వారు గుర్తు చేశారు. ఈ ప్రక్రియలో అనర్హులను తొలగించి, కొత్తగా అర్హత కలిగిన ఓటర్లను చేర్చడం మాత్రమే జరుగుతుందని వారు స్పష్టం చేశారు. ఎన్నికల ఫలితాలు అనుకూలంగా వస్తే రాహుల్ గాంధీ ఈసీపై ఆరోపణలు చేయడం లేదని, వ్యతిరేకంగా వస్తే మాత్రం ఈసీని విలన్‌గా చిత్రీకరిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులు రాజ్యాంగ ప్రక్రియను గౌరవించాలని, నిరాధారమైన



ఆరోపణలు చేయడం మానుకుని, విధానపరమైన ప్రకటనలతో పోటీ పడాలని వారు ఆ లేఖలో సూచించారు.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ ఎలా గెలిచిందో
## రేవంత్‌రెడ్డి అంతరాత్మకు తెలుసు

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మాగంటి సునీతకు బీఆర్ఎస్ అండగా నిలిచిందన్నారు. సునీతాగోపీనాథ్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యుల్లా పని చేశారన్నారు. వచ్చే కార్పొరేటర్ ఎన్నికల్లో కార్యకర్తల గెలుపు కోసం కాలికి బలపం కట్టుకొని తిరుగుతామన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడ్డాయని ఆరోపించారు. కర్నాటక నుంచి మనుషులను తీసుకువచ్చి దొంగ ఓట్లు వేయించారన్నారు. షేక్‌పేట, ఎర్రగడ్డలో రిగ్గింగ్‌కు పాల్పడ్డారన్నారు. రాయించి, వేయించుకున్న ఓట్లతో జూబ్లీహిల్స్‌లో గెలిచారన్నారు. విషాదంలో ఉన్న హరీశ్‌రావు అంకితభావంతో పని చేశారని, స్థానిక ఎన్నికలే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో గెలుపు కోసం అందరి కృషి చేద్దామన్నారు. ఎవరికీ ఎలాంటి ఇబ్బంది ఉన్నా పూర్తి అండగా ఉంటామన్నారు. ఎవరికి సమస్య వచ్చినా తెలంగాణ భవన్‌కు రావొచ్చునన్నారు. డిసెంబర్‌లోగా సర్పంచ్, జిల్లా పరిషత్ ఎన్నికలు పూర్తయ్యే అవకాశం ఉందని, స్థానిక ఎన్నికలు పూర్తి కాగానే బీఆర్ఎస్




సభ్యత్వ నమోదు చేపడుతామన్నారు. బూత్‌లవారీగా పటిష్టంగా పార్టీ కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. జూబ్లీహిల్స్‌లో 407 బూతుల్లో ఒక్కో బూత్‌కు 10 మంది చొప్పున పార్టీని పటిష్టం చేసుకోవాలన్నారు. ఎక్కడ పోగొట్టుకున్నామో అక్కడే వెతుక్కోవాలని.. ప్రజా సమస్యలపై పోరాటం ఇప్పటి నుంచే మొదలుపెట్టాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. జీహెచ్ఎంసీ ఎన్నికలకు ఇప్పటి నుంచే గ్రౌండ్ వర్క్ చేయాలన్నారు.

### మళ్లీ కేసీఆర్ అధికారంలోకి వస్తారు : హరీశ్‌రావు

హరీశ్‌రావు మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో అధికార పార్టీకి అనుకూలంగా ఉంటుందన్నారు. జూబ్లీహిల్స్‌లో సాంకేతికంగా మాత్రమే కాంగ్రెస్ గెలుపని.. జూబ్లీహిల్స్‌లో నైతిక గెలుపు సునీత, బీఆర్ఎస్ పార్టీదేనన్నారు. బీఆర్ఎస్ నేతలు అధైర్యపడాల్సిన అవసరం లేదని, పార్లమెంట్ ఎన్నికల్లో కేవలం 18వేల ఓట్లు మాత్రమే వచ్చాయని.. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో 75వేల ఓట్లు సంపాదించామని తెలిపారు. మైనారిటీల మద్దతు కోల్పోతున్నామని కాంగ్రెస్ గుర్తించిందని.. బీఆర్ఎస్‌కు భయపడి అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇచ్చారని, బీఆర్ఎస్‌ను చూసి కాంగ్రెస్ పార్టీ గడగడలాడిపోయిందన్నారు. కాంగ్రెస్, బీజేపీ, మజ్లిస్ ఒక వైపు, బీఆర్ఎస్ పార్టీ ఒంటరి పోరాటం చేసిందన్న హరీశ్.. అధికార దుర్వినియోగంతో గెలిచిన విషయం రేవంత్‌రెడ్డికి తెలుసునన్నారు. దుబ్బాక, హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో ఓడిపోయినా తర్వాత ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిచిందన్నారు. త్వరలోనే మళ్లీ కేసీఆర్ అధికారంలోకి వస్తారని, తమను ఇబ్బంది పెట్టిన ఎవరినీ వదిలిపెట్టమని హెచ్చరించారు. కేటీఆర్, తలసాని సహా తామంతా కలిసి కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. జీహెచ్ఎంసీ, ఇతర ఎన్నికలకు సిద్ధంగా ఉందామని హరీశ్‌రావు పిలుపునిచ్చారు.

## పాల వ్యాపారంతో ఏటా రూ.1.5 కోట్లు సంపాదన- ఆ రైతు కుటుంబం ఎలా సక్సెస్ సాధించిందంటే?

ప్రేమతో ఇంటిపై గోమాత విగ్రహం ఏర్పాటు- పాడి రైతులకు ఆదర్శంగా సావంత్ ఫ్యామిలీ!

కొల్హాపూర్‌లోని ఓ కుటుంబం పాడి పరిశ్రమ ద్వారా ఏటా రూ.1.5 కోట్ల రూపాయల మేర ఆదాయాన్ని ఆర్జిస్తోంది. ఇలా తమ ఇంట లక్ష్మీదేవి కొలువు దీరి ఉండటానికి గోవులే కారణమని నమ్మిన ఆ కుటుంబం, వాటి మీద ప్రేమతో తమ ఇంటిపై గోమాత విగ్రహాన్ని ప్రతిష్ఠించుకుంది. కఠిన శ్రమ, దృఢ సంకల్పం, ఉమ్మడి కుటుంబ వ్యవస్థ విలువల మిళితమైన ఈ సక్సెస్ స్టోరీ మీ కోసం.

కూరగాయల వ్యాపారంలో నష్టం

మహారాష్ట్ర, కొల్హాపూర్?లోని నూల్?కు చెందిన అన్నదమ్ములు ప్రకాశ్ సావంత్?, బాలాసాహెబ్? సావంత్?. వీరిది ఉమ్మడి కుటుంబం. వీరికి కుటుంబ ఆస్తిగా 3 ఎకరాల పొలం వచ్చింది. దానిలో కూరగాయలు పండిస్తూ జీవనం సాగించేవారు. అయితే కాలం కలిసిరాక వారు కూరగాయల వ్యాపారంలో తీవ్రంగా నష్టపోయారు. దీనితో అప్పుల ఊబిలో పడి చాలా ఇబ్బందులు పడ్డారు. కానీ వారు ధైర్యాన్ని కోల్పోలేదు.

ఏటా రూ.1.5 కోట్ల ఆదాయం

2004లో కొంత డబ్బు అప్పుగా తీసుకుని 2 ఆవులను కొనుగోలు చేసి వ్యాపారం ప్రారంభించారు. మొదట్లో వారికి ఇది చాలా కష్టంగా అనిపించింది కానీ వెనుకడుగు వేయలేదు. 2010లో బ్యాంకు ఫైనాన్సింగ్? సహాయంతో వారు మరో 45 ఆవులను కొనుగోలు చేశారు. ఆధునిక గోశాలను నిర్మించారు. దృఢమైన సంకల్పంతో, శ్రమతో క్రమంగా అన్ని కష్టాలను అధిగమించి, వ్యాపారాన్ని అభివృద్ధి చేశారు. ఇప్పుడు వారి దగ్గర 108 జీవులు ఉన్నాయి. అందులో 80 ఆవులు, 20 దూడలు, 8 గేదెలు ఉన్నాయి. వారు రోజుకు 700 నుంచి 800 లీటర్ల పాలను సరఫరా చేస్తున్నారు. అది కూడా తమ సొంత



గజానన్ సహకార పాల సంస్థ ద్వారా కొల్హాపూర్? జిల్లా పాల ఉత్పత్తిదారుల సంఘం(గోకుల్?)కు విక్రయిస్తున్నారు. మొత్తంగా చూసుకుంటే, ఏటా రూ.1.5 కోట్ల మేర సంపాదిస్తున్నారు. అంతేకాదు తమ విజయానికి కారణం గోమాతేనని వారు బలంగా నమ్ముతున్నారు.

సావంత్ కుటుంబానికి చెందిన డెయిరీ ఫామ్?

వీరిది ఉమ్మడి? కుటుంబం. సావంత్ ఫ్యామిలీలో మొత్తం 18 మంది సభ్యులు ఉన్నారు. అందరూ కలిసి తమ గోశాలలో పనిచేస్తారు. బయటి వ్యక్తులను ఎవరినీ వాళ్లు కూలీలుగా తీసుకోలేదు. ప్రకాశ్, బాలాసాహెబ్ సావంత్?లతో సహా వారి కుమారులు సంతోష్?, రిశికేశ్?, సుశాంత్, ప్రశాంత్? వారి భార్యలు రేవతి, శివానీ, ఐశ్వర్య, రాజశ్రీ అందరూ తెల్లవారు జాము నుంచి సాయంత్రం వరకు కలిసి పనిచేస్తారు. వాస్తవానికి సావంత్ అన్నదమ్ముల పిల్లలు అందరూ చదువుకున్నప్పటికీ, వారెవరూ బయట ఉద్యోగాలకు వెళ్లలేదు. కుటుంబం చేస్తున్న పాల వ్యాపారంలోనే వారూ కొనసాగుతున్నారు. వీరందరూ ఐక్యంగా పనిచేస్తుండడం వల్లనే పాల వ్యాపారంలో వారు గొప్పగా రాణిస్తూ ఏటా కోట్ల రూపాయలు గడిస్తున్నారు. పాల వ్యాపారంలో స్వావలంబనకు చిహ్నంగా నిలుస్తున్నారు.

సావంత్ కుటుంబం

భవనంపై గోమాత విగ్రహం ఏర్పాట

పాడి వ్యాపారంలో మంచి లాభాలు రావడంతో వారు ఇటీవలే విలాసవంతమైన పెద్ద భవనాన్ని నిర్మించారు. అంతేకాదు భవనంపై 6 అడుగులు ఎత్తు, 8 అడుగుల పొడవైన గోమాత విగ్రహాన్ని, పాల డబ్బాను ఏర్పాటు చేశారు. గోకుల్ షిర్గావ్?కు చెందిన ఓ కళాకారుడితో ఈ గోమాత ప్రతిరూపం ఏర్పాటు చేయించారు. తమకు అదృష్టాన్ని తెచ్చిన గోమాతకు కృతజ్ఞతగానే ఇలా చేసినట్లు సావంత్ అన్నదమ్ములు చెబుతున్నారు.

సొంత ఇంటిపై గోమాత విగ్రహం ఏర్పాటు

సావంత్ సోదరులు ఆధునిక పద్ధతిలో డెయిరీ నడిపిస్తున్నారు. గోశాలలో పాలు పితికే యంత్రాలను ఏర్పాటు చేశారు. అలాగే గోవుల ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచారు. గతంలో 25 లీటర్ల పాలు ఇచ్చే ఆవులు ఇప్పుడు ఏకంగా 40 లీటర్ల వరకు పాలు ఇస్తున్నాయని వారు చెబుతున్నారు. గోకుల్? దూద్? సంఘ్?తో వ్యాపార సంబంధాలు నెరపుతున్నారు. అంతేకాదు ఆవు పేడను కూడా అమ్ముతూ అదనపు ఆదాయం సంపాదిస్తున్నారు. అంతేకాదు ఎక్కువ పాలు ఇచ్చే ఆవుల నుంచి సంతానోత్పత్తి చేయించి, తమ గోశాలలోని జీవుల సంఖ్యను పెంచుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. పాల వ్యాపారంలో తమదైన రీతిలో దూసుకుపోతున్న సావంత్ కుటుంబానికి అనేక పురస్కారాలు లభించాయి. గోకుల దూద్? సంఘ్, జిల్లా పరిషత్ పశువర్ధక శాఖ, లయన్స్ క్లబ్, స్థానిక సంస్థల నుంచి వారు 'ఆదర్శ గోత', 'ఆదర్శ షేత్కారి', 'జిద్? పురస్కార్' మొదలై గౌరవ పురస్కారాలు పొందారు. ఈ విధంగా ఈ ఆదర్శ రైతు కుటుంబం పాడి రైతులందరికీ ఆదర్శప్రాయంగా, ప్రేరణగా నిలుస్తోంది.

# సంపాదకీయం

## విపక్షాల దౌర్బల్యమే మోదీ విజయం

'మీరు బిహార్‌లో ఎన్నికల కవరేజ్‌కు వెళ్లి పెద్దగా ఉపయోగం ఉండకపోవచ్చు. అక్కడ ఎన్డీఏ అధికారంలోకి రావడం ఖాయం' అని ఎన్నికల షెడ్యూలు ప్రకటించకముందే ఒక సీనియర్ జర్నలిస్టు సలహా ఇచ్చారు. ఆయన ఏ ఉద్దేశంతో ఈ సలహా ఇచ్చారో కానీ దేశంలోని పరిస్థితులు చూస్తుంటే ప్రధాని మోదీకి దేశ రాజకీయాల్లో తిరుగులేదనే అభిప్రాయం చాలా మందిలో నెలకొని ఉన్నదని తెలుస్తోంది. మోదీకి మించిన, బలమైన నాయకుడు ఇతర పార్టీల్లో లేకపోవడం మాత్రమే కాదు, భారతీయ జనతా పార్టీకున్న ఎన్నికల యంత్రాంగం, పటిష్ఠ వ్యూహరచన చేసే శక్తి, కింది స్థాయి నుంచి పరిస్థితులను అధ్యయనం చేసి అవసరమైన చర్యలు తీసుకోగల నిశిత దృష్టి, అన్నిటినీ మించి వ్యవస్థలపై ఉన్న పట్టు మూలంగా కమలనాథులను ఓడించడం కాంగ్రెస్‌కు, ఇతర పార్టీలకు సాధ్యం కాదేమోనన్న అంచనా చాలా మందికి ఉన్నది. అయినప్పటికీ బిహార్‌లో ఫలితాలు భిన్నంగా ఉండవచ్చునేమో అన్న ఆశలు బీజేపీ వ్యతిరేకులకు చివరివరకూ మిణుకుమిణుకుమంటూనే ఉన్నాయి. దాదాపు 20 ఏళ్లు నితీశ్‌కుమార్ ముఖ్యమంత్రిగా ఉండడం, బీజేపీకి స్థానిక నాయకుడంటూ లేకపోవడం మాత్రమే కాదు, ఎన్నికల కమిషన్ అక్రమాలు చేస్తున్నదన్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు ప్రతిపక్షాలు ఉధృతంగా ప్రయత్నం చేయడం, బలహీనవర్గాలకు మోదీ వ్యతిరేకమని, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతున్నారనే ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు తీవ్రయత్నాలు చేయడం మూలంగా ప్రతిపక్షాలు పుంజుకోవచ్చుననే అభిప్రాయం చాలా మంది వ్యక్తం చేశారు. ముఖ్యంగా రాహుల్‌గాంధీ, తేజస్వి యాదవ్ ఇద్దరూ చేపట్టిన ఓటర్ అధికార యాత్రకు భారీ ఎత్తున ప్రతిస్పందన లభించింది. ఒక లక్ష్యం ప్రకారం గ్రామీణ, సెమీ అర్బన్ ఏరియాలో ఈ యాత్రను చేపట్టారు. గయాలో తొక్కిసలాటలో ఒక యువకుడు కూడా మరణించాడు. ముఖ్యంగా సీమాంచల్‌లో రాహుల్ యాత్ర అన్ని రికార్డులను అధిగమించి 2 లక్షలకు పైగా జనాన్ని ఆకర్షించింది. ఎన్నికల ప్రచార సమయంలో కూడా రాహుల్, ప్రియాంక, తేజస్వి సభలకు జనం పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. 'బహిరంగ సభలకు, యాత్రలకు జనం పెద్ద సంఖ్యలో హాజరు కావడం, హాజరైన జనం ఓటర్లుగా మారడం అనేది ఒకటి కాదు' అనేది చరిత్రలో అనేకసార్లు రుజువైంది. 1994లో పీవీ నరసింహారావు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన పాల్గొన్న ఏలూరు సభకు లక్షలాది మంది హాజరయ్యారు. కానీ ఆశ్చర్యకరమేమంటే ఆ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు కేవలం 26 సీట్లు రాగా, తెలుగుదేశం 216 సీట్లు గెలుచుకుంది. కాంగ్రెస్ కంటే వామపక్షాలకు ఎక్కువ(34) సీట్లు లభించాయి. 1977లో ఎమర్జెన్సీ అనంతరం ఉమ్మడి బిహార్‌లో జరిగిన ఎన్నికల్లో ఇందిరాగాంధీ రాష్ట్రంలో ఎక్కడకు వెళ్లినా పెద్ద సంఖ్యలో జనం ఆమెకు నీరాజనాలు పట్టారు. కానీ ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ బిహార్‌లో అప్పుడున్న మొత్తం 54 సీట్లను కోల్పోయింది. ఈ రెండు సంఘటనలతో పాటు రాహుల్ సభలకు పెద్ద సంఖ్యలో జనం రావడాన్ని బట్టి రెండు అంచనాలకు రావచ్చని స్పష్టమవుతోంది. ప్రజా వ్యతిరేకత అనేది ఉంటే అది పైకి కనపడకుండా చాప కింద నీరు లాగా పాకుతుంది. ఇందిరాగాంధీ, పీవీ నరసింహారావు ఇద్దరూ కాంగ్రెస్ పట్ల ప్రజా వ్యతిరేకతను కనిపెట్టలేకపోయారు. ప్రభుత్వంపై ప్రజావ్యతిరేకతను తమకు అనుకూలంగా మార్చుకోవడంలో రాహుల్ విఫలమయ్యారు. 2014లో ప్రధాని మోదీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ జనం నాడిని పసిగట్టి అందుకు తగ్గ వ్యూహరచన చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమవుతోంది. ప్రతికూల అంశాలను కూడా మోదీ అనుకూలంగా మార్చుకోగలిగితే, అనుకూల అంశాలను కూడా రాహుల్ వ్యతిరేకంగా మార్చుకుంటున్నారేమో! ఆశ్చర్యమేమంటే, రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ సభలకు పెద్ద సంఖ్యలో జనం వచ్చిన నియోజకవర్గాలన్నిటిలోనూ కాంగ్రెస్ చిత్తుగా ఓడిపోయింది. కాంగ్రెస్ గెలిచిన ఆరు సీట్లలో మూడు సీట్లు అతి స్వల్ప మెజారిటీతో గెలిచింది. కాంగ్రెస్ 5 సీట్లలోనూ, ఆర్‌జేడీ ఒక సీటులోనూ డిపాజిట్ కోల్పోగా ఎన్డీఏ ఎక్కడా డిపాజిట్ కోల్పోకపోవడం గమనార్హం. ఒక యంత్రాంగం అంటూ లేకపోవడం వల్ల కాంగ్రెస్ ఓడిపోయింది. కానీ ఆర్‌జేడీ ఘోర వైఫల్యమే బిహార్ ఎన్నికల్లో అన్నిటికంటే విడ్డూరమైన విషయం. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్‌జేడీ అన్ని పార్టీల కంటే ఎక్కువగా%-% అంటే 75 సీట్లు గెలుచుకుంది. ఈసారి తన సీట్లు తప్పకుండా పెంచుకుంటుందని చాలా మంది ఆశించారు. బిహార్‌లో మండల్ రాజకీయాల్లో బలమైన పునాది ఉన్న రాష్ట్రీయ జనతాదళ్ 143 సీట్లలో పోటీ చేసి కేవలం 25 సీట్లు మాత్రమే గెలుచుకోవడానికి కారణం ఏమిటి? ఆర్‌జేడీకి ప్రధాన ఓటు బ్యాంక్ అయిన యాదవులకూ, ఇతర అత్యంత వెనుకబడిన సామాజిక వర్గాలు, మహిళలు, దళితులకూ మధ్య వైరుధ్యం ఈ ఎన్నికల్లో కొట్టొచ్చినట్లు కనపడిందని ఒక విశ్లేషకుడు తెలిపారు. యాదవులకు 37 శాతం సీట్లిచ్చి, అత్యంత వెనుకబడిన వర్గాలకు కేవలం 11 శాతం సీట్లు ఇవ్వడం వల్ల ఆర్‌జేడీ కొత్త సామాజిక పునాదిని ఏర్పర్చుకోలేకపోయిందని ఆయన చెప్పారు. తన సొంత కుటుంబంలోని లుకలుకలనే ఆర్‌జేడీ పరిష్కరించుకోలేకపోయింది. ఆర్‌జేడీ తన వైఫల్యానికి గతంలో లాగా కాంగ్రెస్ వంటి మిత్రపక్షాలను నిందించేందుకు వీలు లేకుండా పోయింది. తాను పోటీ చేసిన సీట్లలో నాలుగోవంతు కూడా గెలుచుకోలేనప్పుడు ఇతరులను నిందించి అర్థం లేదు.

# చరిత్ర తెలియని అజ్ఞానం




ఎంత ఉన్నత విద్యాశాఖ చూస్తున్నా అన్నీ తెలుసుననుకోవటం ఎంత పెద్ద తప్పో మధ్యప్రదేశ్ మంత్రి ఇందర్‌సింగ్ పర్మార్‌కు జ్ఞానోదయమైనట్టుంది. బ్రహ్మసమాజ వ్యవస్థాపకుడు రాజా రామ్మోహన్ రాయ్ 'బ్రిటిష్ ఏజెంటు' అంటూ మొన్న శనివారం ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. సామాజిక మాధ్యమాల విస్తృతి బలంగా ఉన్న వర్తమానంలో ఇష్టానుసారం మాట్లాడితే ఆ మరుక్షణం నుంచే విమర్శల జడి మొదలవుతుంది. అందుకే 24 గంటలు తిరగకుండా 'నోరు జారాను... తప్పయి పోయింద'ంటూ ఆయన ఒక వీడియో విడుదల చేయాల్సివచ్చింది. ఈ వ్యాఖ్యలపై పశ్చిమ బెంగాల్‌లోనే కాదు... దేశదేశాల్లో ఉన్న బెంగాలీ పౌరులంతా ఒక్కటై ఆగ్రహా వేశాలు వ్యక్తం చేశారు. తక్షణం దీన్ని చల్లార్చకపోతే పెను సమస్య అవుతుందని భయపడిన పశ్చిమ బెంగాల్ బీజేపీ విభాగం, పార్టీ అధిష్ఠానం రంగంలోకి దిగి ఆయనతో పశ్చాత్తాప ప్రకటన చేయించాయి. బెంగాల్ మేధాచరిత్ర గర్వించదగ్గది. 'బెంగాల్ ఇవాళ ఏం ఆలోచిస్తుందో... దేశం రేపు అదే ఆలోచిస్తుంది' అన్న నానుడి ఒకప్పుడు జోరుగా వినబడటానికి కారణం 19వ శతాబ్దిలో సామాజిక, సాంస్కృతిక, రాజకీయ, విద్యారంగాల్లో అక్కడ పెల్లుబికిన సంస్కరణలే! వీటన్నిటి వెనుకా రాజా రామ్మోహన్ రాయ్ ఉన్నారు. 1857లో ఆయన స్థాపించిన బ్రహ్మసమాజం హిందూ మతానికి వ్యతిరేకం కాదు. ఆయన నిరీశ్వరవాది అంతకన్నా కాదు. కుల వ్యవస్థ, ఆ వ్యవస్థలోని అంతరాల దొంతరలూ, సతీ సహగమనం, బాల్య వివాహాలు వగైరా దురాచారాలూ, మూఢనమ్మకాలూ ఆ మతవ్యాప్తికి, దాంతోపాటు సమాజ గమనానికి అడ్డంకిగా ఉన్నాయని ఆయన విశ్వసించారు. తన భావాల వ్యాప్తికి ప్రిన్స్ ద్వారకానాథ్ టాగూర్, ఆయన కుమారుడు దేబేంద్రనాథ్ టాగూర్, కేశబ్‌చంద్రసేన్ వంటివారితో కలిసి బ్రహ్మసమాజాన్ని స్థాపించారు. తన వాదనలకు వేదాలూ, ఉపనిషత్తులూ ఆధారం చేసుకున్నారు. ఏకేశ్వరోపాసన ఆయన సిద్ధాంతం. పట్టువదలని విక్రమార్కు డిలా రామ్మోహన్ రాయ్ పోరాడినందు వల్లే సతి దురాచారాన్ని నిషేధిస్తూ చట్టం వచ్చింది. స్వాతంత్ర్యానికి వందేళ్ల క్రితమే సమాజం మూఢ నమ్మకాల ఉచ్చు నుంచి బయటపడాలనీ, దురాచారాలు సమసిపోవాలనీ, మహిళలకు సైతం విద్య అందాలనీ తపించినవారాయన. ఆయన స్ఫూర్తితో పంజాబ్‌లో ఆర్య సమాజ్, మహారాష్ట్రలో ప్రార్థనా సమాజ్ వంటివి ఆవిర్భవించాయి. వీటి దారులు వేరైనా మత సంస్కరణలే ఈ సంస్థల ధ్యేయం. చిన్ననాడే బెంగాలీ భాషతోపాటు సంస్కృతం, పర్షియన్, అరబిక్, హిందూ స్తానీ భాషల్లో నిష్ణాతుడై ఈస్టిండియా కంపెనీ ఉన్నతాధికారులతో పనిచేశారు. 1814లో ఆ ఉద్యోగాన్ని వదిలి ఆత్మీయ సభ పేరిట సంఘాన్ని స్థాపించి 1821లో వారపత్రిక 'సంబాద్ కౌముది'ని ప్రచురించటం మొదలుపెట్టారు. ఆ రకంగా ఆయన దేశ పత్రికారంగానికి ఆద్యుడు. దేశంలో మొదటగా 1823లో ఈస్టిండియా కంపెనీ అధికారులు కలక త్తాలో స్థాపించిన కళాశాల సంప్రదాయ సంస్కృత విద్యాబోధనకే పరిమితమైనప్పుడు ఇంగ్లిష్ మీడియం ప్రవేశపెట్టాలని డిమాండ్ చేయటంతోపాటు విద్యార్థులకు సైన్సు, రేఖాగణితం, రసాయన శాస్త్రం, అనాటమీ వంటివి బోధించాలని అప్పటి గవర్నర్ జనరల్ అమ్‌హెస్ట్‌కు లేఖ రాశారు. సాధించారు. నిరుడు బెంగాల్‌లో లోక్‌సభ ఎన్నికల ప్రచారం ప్రారంభించిన సందర్భంలో ప్రధాని నరేంద్ర మోదీ మహిళా సాధికారతకు తాము తీసుకుంటున్న చర్యల వెనకున్న స్ఫూర్తి రాజా రామ్మోహన్ రాయ్ అని చెప్పిన సంగతి పర్మార్‌కు గుర్తులేదనుకోవాలి. వర్తమాన ప్రయోజనాలు నెరవేర్చుకోవటం కోసం చరిత్రను వక్రీకరించటం పర్మార్‌తోనే మొదలు కాలేదు. గతంలోనూ కొందరు నాయకులు ఇదే బాపతు మాటలతో విమర్శలు ఎదుర్కొన్నారు. దేశంలో ఇతర చోట్ల కన్నా బెంగాల్‌లో సామాజిక, సాంస్కృతిక ప్రతీకలుగా వెలుగులీనినవారు అధికం. వారిపై ఆరాధనా భావం, గౌరవ ప్రపత్తులు కూడా ఎక్కువ. వారి జోలికిపోతే, ఇష్టానుసారం వ్యాఖ్యలు చేస్తే వచ్చే ఏడాది జరగబోయే బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో పుట్టి మునుగుతుందని బీజేపీ గ్రహించినట్టుంది. తెలిసీ తెలియకుండా నోరు పారేసుకోవటం మంచిది కాదు.

# బిహార్ ప్రజల తీర్పులో దాగిన రాజకీయ సందేశం..




బిహార్ ప్రజల నుండి ఏ తీర్పు రావాలని ఆయా రాజకీయ పార్టీలు శక్తులు స్వీయాత్మకంగా ఆకాంక్షించాయో అలాంటి తీర్పు రాలేదు. దీంతో ప్రగతిశీల, లౌకిక, ప్రజాస్వామిక శక్తుల, వ్యక్తుల మానసిక స్థితి తీవ్ర నిరాశలో కూరుకుపోయినట్లు కనిపిస్తోంది. 'ఇక ఫాసిస్టులను ఓడించడం చాలా కష్టం' అనే నిట్టూర్పులు, 'ఈ ప్రజల మీద నమ్మకం పెట్టుకొని ఫాసిజం మీద విజయం సాధించలేం' అనేంతవరకు నిరాశ వెళ్తోంది. ఇది చీకట్లో వెలుగును, చెడులో మంచిని, కష్టంలో సుఖాన్ని, ప్రతికూల అంశంలో సానుకూల అంశాన్ని చూడలేని స్థితికి అద్దం పడుతుంది.

### డేటా సెంటర్లతో అభివృద్ధి సరే.. పర్యావరణం పరిస్థితి?

మరో భిన్న దృష్టితో పరిశీలిస్తే బిహార్ ఎన్నికల్లో ఆ రాష్ట్ర ప్రజలు పోషించిన పాత్రకి గల ప్రాధాన్యత చాలా స్పష్టంగా అర్థమౌతుంది. అయితే ప్రగతిశీల, ప్రజాతంత్ర, వామపక్ష, లౌకిక శక్తులు భావించి నమ్ముతున్న వివిధ ఫాసిస్టు కుట్రలు, కుయుక్తులు, కుతంత్రాలు బిహార్ రాష్ట్ర ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేశాయనడంలో నేనేమీ విభేదించడం లేదు. కానీ ఆర్ఎస్ఎస్, బీజేపీల ప్రభుత్వ ఫాసిస్టు పాలనా విధానానికి బిహార్ రాష్ట్ర ప్రజలు ఆమోద ముద్ర వేశారని భావిస్తే పరమ అబద్ధం అవుతుంది.

### స్వర్ణోత్సవ రాజనీతిజ్ఞుడు... చంద్రబాబు
### ఆర్థిక అస్త్రాలే దిక్కు అయ్యాయి..

బిహార్ ఎన్నికల ఫలితాలను లోతుగా పరిశీలిస్తే బిహార్ రాష్ట్ర ప్రజలు ఫాసిస్టు పాలకులకు, వారు చేపట్టే విధానాలకు చాలా గట్టి రాజకీయ గుణపాఠం చెప్పడంతో పాటు తీవ్ర హెచ్చరిక చేశారని కూడా స్పష్టం అవుతుంది. విద్వేషపూరిత రాజకీయ, సాంస్కృతిక, సాంఘిక, ఆధ్యాత్మిక, నైతిక, ధార్మిక అస్త్రశస్త్రాలు అన్నింటిని వెలికితీసి పదునుపెట్టి బిహార్ రాష్ట్ర ప్రజలపై ఫాసిస్టు పాలక వర్గాలు ప్రయోగించడం జరిగింది. ఐనా ప్రజలు ఇవ్వనున్న తీర్పు పట్ల ఫాసిస్టు పాలక శక్తులకు నమ్మకం ఏర్పడటం లేదు. చివరికి ఆర్థిక అస్త్రాలే వారికి దిక్కుగా మారాయి. వారికి గాడ్ ఫాదర్లు ఐన కార్పొరేట్ వర్గ ప్రయోజనాలకు వ్యతిరేక ఎజెండా మీద ఆధారపడే అవసరం ఏర్పడింది. నగదు బదిలీ పథకంతో సహా రకరకాల సంక్షేమ హామీల్ని ఇబ్బడి ముబ్బడిగానే ఆ రాష్ట్ర ప్రజలకు ఇవ్వాల్సిన దిక్కుమాలిన దీన స్థితి ఆర్ఎస్ఎస్, బీజేపీలకు ఏర్పడింది. ఆర్ఎస్ఎస్ రాజకీయ అంతరాత్మ భంగపడింది. ఇలా బిహార్ ప్రజలు వారికి చెమట పట్టించారు.

వేతన సవరణ ఆలస్యంతో ముసురులో ఉద్యోగుల భవిష్యత్తు..

సంక్షేమం వద్దన్నవారే నగదు గుమ్మరించారు..

వలస కార్మికులను సాపేక్షికంగా అభివృద్ధి చెందిన కొన్ని రాష్ట్రాలకు ఎగుమతి చేసే ఓ ప్రధాన రాష్ట్రంగా బిహార్ పేరొందింది. ఏపీ, కర్ణాటక, తమిళనాడు, కేరళ వంటి దక్షిణాది రాష్ట్రాలు గానీ, మహారాష్ట్ర, గుజరాత్ వంటి పడమర రాష్ట్రాల్లో గానీ నగదు బదిలీ వంటి సంక్షేమ పథకాలు చాలా బలంగా అమలు జరిగే స్థితి ఉంది. కానీ, సంక్షేమ వ్యవస్థ మీద ఫాసిస్టులు దాడికి దిగే పరిస్థితి ఏర్పడింది. ఆ సంక్షేమ సంస్కృతి ఒక బలమైన సాంప్రదాయ శక్తిగా మారిన చోట్ల దాని నియంత్రణ కోసం నేడు ఫాసిస్టు రాజకీయ శక్తులు ప్రయత్నం చేస్తున్నాయి. ఈ నియంత్రణ నిజానికి మొదటి దశలో చేపట్టేది మాత్రమే. అంతిమంగా వాటిని నిర్మూలన చేసే దారిలో ఆర్ఎస్ఎస్ నడుస్తోంది. ఆ ఫాసిస్టు మార్గంలో అదో మజిలీ మాత్రమే. సంక్షేమ సంస్కృతి నేడు బలహీనంగా గల బిహార్ రాష్ట్రంలో ఫాసిస్టు పాలకులు స్వయంగా తమ చేతులతో సంక్షేమ పథకాల్ని బలోపేతం చేసి తీరాల్సిన తీవ్ర చర్యల్ని చేపట్టక తప్పని పరిస్థితి ఏర్పడింది. ఇది ఎవరికి విజయం? ఎవరికి అపజయం?

– అక్షరాన్ని ఆయుధంగా మార్చిన ప్రజాకవికి.. ఈ గౌరవం సరిపోతుందా?

నగదు బదిలీ స్కీంకి దిగజారారు..

సంక్షేమ పథకాలలో పోస్ట్ పెయిడ్ స్కీమ్స్ కంటే ప్రీపెయిడ్ స్కీమ్స్‌కి ఎక్కువ ప్రాధాన్యత ఉంటుంది. గతంలో ఇచ్చిన పోస్ట్ పెయిడ్ హామీలు అమలు జరగని చేదు అనుభవాలు వారికి ఎదురయ్యాయి. ఆ చేదు అనుభవాల వెలుగులో బిహార్ ప్రజలు ఫాసిస్టుల ఎరలకు చాలా దూరంగా ఉన్నారు. అది పసిగట్టిన ఫాసిస్టు పాలకులు చివరికి ప్రీపెయిడ్ స్కీమ్స్ అమలుకి దిగారు. గతం వలే హామీలిచ్చి ఓట్లు పొందలేని దుస్థితి వల్ల నగదు బదిలీ పథకాన్ని అమలు చేయాల్సిన దుస్థితికి గురయ్యారు. ఒక నగదు బదిలీ స్కీం చూపించి మిగిలిన అన్ని సంక్షేమ హామీల పట్ల ప్రజల్లో ఆశ కలిగించే ప్రయత్నం చేశారు. ఒక ప్రీపెయిడ్ స్కీం అమలుని చూపించి అనేక పోస్ట్ పెయిడ్ స్కీమ్స్‌పై ఆశ పెట్టారు. ఈ ఎన్నికల్లో అనేక సంక్షేమ హామీల్ని ఇచ్చిన పాలకులు రేపు ఐదేండ్లు ముళ్లబాటలో నడవాల్సిందే. వాటిని అలా నడిపించే విలక్షణ తీర్పు ఇచ్చిన ప్రజలుగా చూడాలి. పైగా ఇప్పుటికే సంక్షేమ సంస్కృతి చాలా బలంగా వున్న ఏపీ వంటి రాష్ట్రాల ప్రజల చేతికి పదునైన ఆయుధాన్ని అందించే సాధనంగా దీన్ని చూడాలి.

తమ కాళ్లు తామే నరుక్కుంటే..

బిహార్ రాష్ట్ర ప్రజల తీర్పు అక్కడి ప్రజలు జీవించే భౌతిక పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. బిహార్ ప్రజలు జీవిస్తున్న స్థల, కాలాదులపై ఆధారపడి ఆ రాష్ట్ర ప్రజలిచ్చే తీర్పు ఉంటుందని భావించి దాని గూర్చి విశ్లేషణ చేయడం సరైన పద్ధతి. తమ తమ మనస్సుల్లో కోరుకున్న ఆకాంక్షల్ని ప్రామాణికం లేదా ప్రాతిపదిక చేసుకొని ఆయా రాజకీయ పార్టీలు బిహార్ ప్రజల తీర్పును విశ్లేషించడం అశాస్త్రీయం అవుతుంది. ఔను, కాళ్ల సైజును బట్టి చెప్పులు నరుక్కొనే పాదచారులకు నడక ఎట్టి అసౌకర్యం కలిగించబోదు. కానీ చెప్పుల సైజులను బట్టి తమ కాళ్లు నరుక్కునే వారికి నడక నిజంగానే ఇబ్బందిగా ఉంటుంది. వర్తమాన బిహార్ రాష్ట్ర భౌతిక స్థితిగతులపై ఆధారపడి, ఆ పరిస్థితుల్లో జీవిస్తున్న ప్రజలలో మానసిక, రాజకీయ చలనాలపై ఆధారపడి తీర్పును సమీక్ష చేద్దాం. ప్రజలే చరిత్ర నిర్మాతలనే సూత్రం ఆధారంగా ప్రజలపై నమ్మకాన్ని ప్రదర్శిద్దాం

# హసీనాకు మరణశిక్ష

మాజీ ప్రధాని షేక్ హసీనా వాజెద్‌కు బంగ్లాదేశ్‌లోని అంతర్జాతీయ వ్యవహారాల కోర్టు మరణశిక్ష విధించినట్టు వెలువడిన వార్త ఎవరినీ ఆశ్చర్యపరచలేదు. ఆమె ప్రభుత్వాన్ని అస్థిరపరి చిన శక్తులు ఇప్పుడు ఆమె ప్రాణాలను లక్ష్యంగా చేసుకున్నాయి. హసీనాపై మానవత్వ హననం వంటి తీవ్రమైన ఆరోపణలతో అంతర్జాతీయ నేరాల ట్రైబ్యునల్‌లో కేసు నడిపించారు. దీని పేరులో అంతర్జాతీయం ఉన్నప్పటికీ ఇది పూర్తిగా స్థానిక న్యాయస్థానం. ప్రభుత్వం గుప్పిట్లో ఉండే ఈ ట్రైబ్యునల్ విచారణ బూటకమని హసీనా మొదటినుంచీ అంటున్నారు. హసీనాకు మరణశిక్ష విధించినట్టు వార్తలు వెలువడగానే దేశవ్యాప్తంగా ఆందోళనలు పెల్లుబుకడం బంగ్లా ప్రజల్లో ఇప్పటికీ హసీనా పార్టీకి ఉన్న మద్దతును తెలియజేస్తున్నది. బంగ్లా విముక్తి కోసం పనిచేసిన స్వాతంత్ర్య యోధుల కుటుంబాలకు విద్య, ఉపాధిలో రిజర్వేషన్లు కల్పించడాన్ని వ్యతిరేకిస్తూ గతేడాది జూలైలో మొదలైన ఆందోళనలు ఆగస్టు మొదటివారంలో అత్యంత హింసాత్మకంగా పరిణమించడం తెలిసిందే. నాటి ప్రధాని షేక్ హసీనా వాజెద్ ఆ ఆందోళనలను అదుపు చేసేందుకు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. ఆందోళనకారులు కోటా తొలగింపు నినాదాన్ని పైకి చెప్పినా హసీనా ప్రభుత్వాన్ని గద్దె దింపడమే లక్ష్యంగా పనిచేశారనేది వాస్తవం. భారత అనుకూల నేత అయిన హసీనాను ఎన్నికల్లో ఓడించలేక మాజీ ప్రధాని ఖాలిదా జియా నేతృత్వంలోని బంగ్లాదేశ్ నేషనలిస్టు పార్టీ (బీఎన్పీ) హింసాత్మక ఆందోళనలను ఎగదోసింది. నినాదాలు ఏవైనప్పటికీ వీటి వెనుక భారత వ్యతిరేక శక్తులు ఉన్నాయనే అనుమానాలు వ్యక్తం కావడం తెలిసిందే. భద్రతా దళా ల కాల్పుల్లో పెద్దసంఖ్యలో ఆందోళనకారులు మరణించారు. పరిస్థితి చేయిదాటిపోవడంతో హసీనా తన పదవికి రాజీనామా చేసి భారత్‌లో ఆశ్రయం పొందారు. ఆమె తప్పుకోవడంతో ఏర్పడిన ఖాళీని సైన్యం ఆక్రమించింది. అయితే బంగ్లా పాత సంప్రదాయం ప్రకారం సైనికపాలన నేరుగా అమలు చేయలేదు. భారత వ్యతిరేకి అయిన వివాదాస్పద ఆర్థికవేత్త మహమ్మద్ యూనుస్‌కు ముఖ్యసలహాదారు అనే హోదా కల్పించి పౌరప్రభుత్వం ముసుగు తొడిగి పరోక్ష పాలనను కొనసాగిస్తున్నది. ఇది బహిరంగ రహస్యమే. అప్పటి నుం చి న్యాయవిచారణ కోసం హసీనాను తమకు అప్పగించాలని పదేపదే డిమాండ్ చేస్తూ భారత్‌కు వ్యతిరేకంగా యూనుస్ ప్రకటనలు చేస్తుండటం గమనార్హం. ప్రజల ద్వారా ఎన్నిక కాని ప్రస్తుత పాలక కూటమి నిజానికి ఎన్నికలు నిర్వహించడంపై దృష్టి కేంద్రీకరించాలి. కానీ యూనుస్, ఆయన వెనుక నుంచి చక్రం తిప్పుతున్న సైన్యం



హసీనాను తుదముట్టించడం లక్ష్యంగా పాచికలు కదుపుతున్నారు. పాకిస్థాన్ నుంచి బంగ్లాదేశ్ ప్రజలు విముక్తి పొందేందుకు భారత్ అందించిన సహాయం చరిత్రాత్మకమైనది. 1971 యుద్ధంలో పాక్‌ను చిత్తుగా ఓడించి బంగ్లాదేశ్ ఏర్పాటుకు భారత్ మార్గం సుగమం చేసింది. విముక్తి వాహిని నేత ముజీబుర్ రహమాన్ నేతృత్వంలో ప్రజాప్రభుత్వం ఏర్పడింది. అయితే అనతికాలంలోనే ఆ ప్రభుత్వాన్ని సైన్యం పడగొట్టింది. జాతిపితగా, బంగబంధుగా మన్ననలు అందుకున్న ముజీబ్ సైనిక తిరుగుబాటులో ప్రాణాలు కోల్పోయారు. ఆయనతో పాటుగా యావత్తు కుటుంబాన్ని ఊచకోత కోశారు. ఆ సమయంలో విదేశాల్లో ఉండటం వల్ల హసీనా బతికిపోయారు. అప్పటి నుంచి బంగ్లాలో ఎక్కువ కాలం సైనికపాలనే కొనసాగింది. ఒకరు పోతే మరొకరు అన్నట్టుగా సైనిక నియంతలు బంగ్లాను ఉక్కుపాదాల కింద తొక్కిపెడుతూ వచ్చారు. తర్వాతి కాలంలో ప్రజాస్వామ్య పునరుద్ధరణకు కృషి చేసిన హసీనా ప్రధాని పదవిని చేపట్టడమే కాకుండా సుదీర్ఘకాలంగా ఆ పదవిలో కొనసాగారు. సహజంగానే తన తండ్రి వారసత్వానికి అనుగుణంగా ఆమె భారత్‌తో సన్నిహిత సంబంధాలు నెలకొల్పారు. అయితే ముజీబ్‌ను దారుణంగా హతమార్చిన శక్తులే ఇప్పుడు ఆయన కూతురు రక్తాన్ని కండ్లజూసేందుకు కంగారూ కోర్టు విచారణ పేరిట తెగబడుతుండటం చారిత్రక విషాదం. హసీనాకు కోర్టు విధించిన మరణశిక్ష తీర్పు తనకు ఎంతో 'ఊరట' కలిగించినట్టు మాజీ ప్రధాని ఖాలిదా జియా ప్రకటించడం విడ్డూరం. ఆ తీర్పును వెంటనే అమలు చేయాలని చెప్పడం మరింత దారుణం!

# అన్నదాత సుఖీభవ నిధులు విడుదల హర్షం వ్యక్తం చేసిన రైతులు.



కోట నందూరు **అక్షర విజేత** :ఆంధ్రప్రదేశ్ రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి అన్నదాత సుఖీభవ రెండవ విడత నిధులు ఈరోజు(బుధవారం) విడుదల చేసి రైతులు ఖాతాల్లో జమ చేశారు. కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం కోటనందూరు గ్రామ సచివాలయం 2లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తూర్ లో, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కడప జిల్లా పెండ్లిమర్రిలో అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేసే కార్యక్రమాన్ని కోటనందూరు రైతులు వీక్షించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా రైతులకు పెట్టుబడి సాయం కింద కూటమి ప్రభుత్వం 20వేల రూపాయలు సహాయంలో భాగంగా ఇప్పటికే మొదటి విడత 7 వేల రూపాయలు జమ చేసి ఉన్నారు. ఈరోజు రెండో విడతగా తుని నియోజకవర్గానికి 27,617 మంది రైతులకు 18 కోట్ల 9 లక్షల రూపాయలు, కోటనందూరు మండల రైతులు 7768 మంది లబ్ధిదారులకు 5 కోట్ల 43 లక్షల 76వేలు, తుని మండల రైతులు 11,427 మంది లబ్ధిదారులు కు 7కోట్ల 99 లక్షల 89వేలు, తొండంగి మండల రైతులు 8422 మంది లబ్ధిదారులు కు 5 కోట్ల 89 లక్షల 54 వేల రూపాయలు, కోటనందూరు గ్రామ రైతులు 529 మంది లబ్ధిదారులు 37 లక్షల మూడు వేల రూపాయలు నిధులు జమ అవుతున్నట్లు తెలియజేస్తూ రైతులు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, చిత్తశుద్ధితో పనిచేస్తుందని ప్రభుత్వానికి రైతులు అండగా ఉంటే మరిన్ని రైతు సంక్షేమ కార్యక్రమాలు చేపడతారని అండగా ఉండాల్సిన బాధ్యత అందరి పైన ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త రైతు వెలగా వెంకట గంగాధర రంగనాయకులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు బోడపాటి సత్యనారాయణ, నందిక జాన్ విక్టర్, మూరా దేవదానం, పంపనబోయిన ఎర్రయ్య, పంపనబోయిన దేవుళ్ళు, జల్లు సత్యనారాయణ, గింజాల చెల్లారావు, గ్రామ వ్యవసాయ సహాయకులు వేమల శివకుమారి,సచివాలయ సిబ్బంది, రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు, కార్యకర్తలు నాయకులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రైతులు దళారుల చేతుల్లో మోసపోకుండాద పిఏసిఎస్ లో కొనుగోలు కేంద్రాలు



మెంటాడ: **అక్షర విజేత** :రైతులు పండించే ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు పంపించిప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని మండల పార్టీ టిడిపి అధ్యక్షుడు చలుమూరి వెంకటరావు అన్నారు.మండలంలో జక్కువ మెంటాడ ప్రాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా చలుమూరి మాట్లాడుతూ దళారులు చేతిలో రైతులు మోసపోకుండా కొనుగోలు కేంద్రాలకు పంపించి అధిక లాభాలను పొందాలన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు తేమశాతం 17 కంటేఎక్కువ ఉంటే మద్దతు ధరతగ్గుతుందని, గోని సంచులు, రవాణా చార్జీలు రైతులు సొంతంగా పెట్టుకుంటే మద్దతు ధరతో పాటు అదనంగా ఇవి వర్తిస్తాయని దీంతో రైతులకు లాభం చేకూరుతుందన్నారు.మండలంలో 13 రైతు సేవ కేంద్రాలు, 40 వేల ఎకరాల వరి పంట తోపాటు ఇతర పంటలకు ఈ క్రాఫ్ చేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి గోకుల్ కృష్ణ అన్నారు. అలాగే పిఏసిఎస్ ల ద్వారా రైతులకు రుణాలు అతి తక్కువ వడ్డీతో కూడా ఇవ్వడం జరుగుతుందని, డిపాజిట్లు చేసినట్లయితే అధిక వడ్డీ ఇవ్వడం జరుగుతుందని పిఏసిఎస్ చైర్మన్ గొర్లె ముసలి నాయుడు తెలిపారు.ముఖ్యంగా కొనుగోళ్ల కేంద్రాల గూర్చి గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించాలని డైరెక్టర్ రామచంద్రుడు తెలిపారు.అనంతరం కొనుగోలుకేంద్రాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ అరుణ కుమారి, సీఈవో లు వెంపడాపు ప్రసాదరావు,శివ, సి ఎస్ డి టి సత్యనారాయణ పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు

# ములగలంపల్లిలో కోడి పందాల శిబిరం పై పోలీసుల దాడి



జీలుగుమిల్లి. **అక్షర విజేత** :ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం ములగలంపల్లిగ్రామ శివారులో అక్రమంగా జరుగుతున్న కోడిపందాలపైపోలీసులు దాడి చేసారు. ముందస్తు సమాచారం మేరకు అక్కడికి చేరుకున్న పోలీసులు కోడి పందాలు నిర్వహిస్తున్న 8 మందిని అదుపులోకి తీసుకొని వారివద్ద వున్న రెండు కోళ్ల ను, 10,020/నగదును, రెండు కత్తులను స్వాధీనం చేసుకున్నారు. కోడిపందాలకు పాల్పడినవారిపై ఏపీ గేమింగ్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ. వి క్రాంతికుమార్ తెలిపారు.

# కే.కొట్టం రెవిన్యూ గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం....

**పకృతి , సేంద్రియ వ్యవసాయంపై రైతులకు అవగాహన...**

**ఏ ఈ ఓ లు జగ్గఅప్పారావు సురేష్ లు.**



కోటనందూరు (అక్షర విజేత).కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలంలో కె..కోట్టాం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిటికేల భాపన్న దోర అనే రైతు వరి పొలంలో గత 12సంత్సరాలునుంచి అనగా 2014 నుంచి ప్రకృతి వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయం చేస్తున్నారు ఈ సేంద్రియ వ్యవసాయం లో వరి మరియు కూరగాయలు పండిస్తున్నారు. ఈ రైతు ప్రకృతి వ్యవసాయం పండించేధాన్యం ఆర్ జి ఎల్ రకం పండించి గత 12 సంత్సరాలు నుంచి సోంతంగా కోంతమంది కస్తమర్స్ కి అమ్ముతున్నారు అలాగే ఈసంవత్సరం కూడా దేశీ వరి విత్తనాలు 2 రకాలు వెయ్యడం జరిగింది. అవి 1.కుజీబటాలి దేశవాళి రకం2.మైసూర్ మల్లికా దేశవాళి రకం వెయ్యడం జరిగింది ఈయన మొత్తం ఈ పంటను సేంద్రియ వ్యవసాయ పద్ధతిలోనే పండిస్తున్నారు పంటకు ఎటైంలో ఎ ద్రావనాలు వేయాలో అలాగే కషాయాలువాడడం జరుగుతుంది . ఇప్పుడు కూడా మైసూర్ మల్లికా దేశవాళి రకం పండిన తరువాత అమ్ముతాను అనిబాపన్న దోర ,ఫోన్ నేంబర్ 7893203656 చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ లు జగ్గ అప్పారావు, సురేష్ లు, వ్యవసాయ సహాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగు కేంద్రాలు మార్పులు, చేర్పులు ఓటరు అనుకూలతను దృష్టిలో పెట్టుకుని క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి పూర్తి నివేదికలు ఇవ్వాలి

**డోర్ టు డోర్ వెళ్ళి ఖచ్చితత్వంతో కూడిన ఓటర్ల జాబితాను రూపొందించాలి**

**జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి**



ఏలూరు:- **అక్షర విజేత** :జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో బుధవారం "పోలింగు కేంద్రాలు మార్పులు, చేర్పులు, జిల్లాలో ఖచ్చితత్వం తో కూడిన ఓటర్ల జాబితాపై" సంబంధిత అధికారులు, వివిధ రాజకీయ పార్టీలు ప్రతినిధులతో ఏడు నియోజకవర్గాలు వారీగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన సుదీర్ఘంగా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ఏడు నియోజక వర్గాలలో ఇప్పటికే 1744 పోలింగు కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. 5 పోలింగు స్టేషన్లు నామకరణం మార్పుకోసం ప్రతిపాదనలు, 23 పోలింగు స్టేషన్లు స్థానమార్పు కోసం ప్రతిపాదనలు, 137 క్రొత్త పోలింగు స్టేషన్లు కొరకు ప్రతిపాదనలు అందాయని అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రతి



పోలింగు స్టేషన్లు పరిశీలించి, కొత్తగా ప్రతిపాదించిన పోలింగు స్టేషన్లో ఎంత మంది ఓటర్లు ఉన్నారు, పూర్తి మౌలిక సదుపాయాలను పరిశీలించి, ఓటరుకు అనుకూలంగా ఉందా ? లేదా ఒకటికి నాలుగు సార్లు పరిశీలించి పూర్తిస్థాయిలో నివేదికలు ఇవ్వాలన్నారు. ఈ నివేదికలను వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు వెరిఫై చేసిన తర్వాత ఆమోదం కొరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. బియల్ వోలు డోర్ టు డోర్ వెళ్ళి ఖచ్చితత్వంతో కూడిన ఓటర్ల జాబితాను సిద్ధం చెయ్యాలని అన్నారు. జిల్లాలో వలసలు, ఒకటి కంటే ఎక్కువ ప్రదేశాలలో ఓటర్లు నమోదు, చనిపోయిన ఓటర్లను తొలగించకపోవడం వంటి అంశాలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. వివిధ రాజకీయ పార్టీలు ప్రతినిధులతో ఎప్పటికప్పుడు సమావేశాలు ఏర్పాటుచేసి, వారి సూచనలు, ఫిర్యాదులను తీసుకోవాలని, వారికి ఉన్న సందేహాలు నివృత్తి చెయ్యాలని అన్నారు. ఎక్కడ కూడా అనుమానాలకు, వివాదాలకు తావు లేకుండా పారదర్శకంగా ఓటర్ల జాబితా రూపకల్పన చెయ్యాలని అన్నారు. 2002 సంవత్సరం నాటి ఓటర్లు 2025 ఓటర్ల జాబితాతో పోల్చి విచారణ జరపాలన్నారు. 2002 సంవత్సరంలో ఓటర్ల జాబితాలో పేర్లు ఉన్నవారు ఆధారాలు చూపించాల్సిన అవసరం లేదన్నారు. 2004 తర్వాత ఓటర్లుగా నమోదైన వారంతా తల్లిదండ్రులు లేదా కుటుంబ సభ్యులు ధ్రువీకరణ తప్పనిసరిగా ఉండాలన్నారు. ఈ ప్రక్రియను వివిధ రాజకీయ పార్టీలు ప్రతినిధులు భాగస్వామ్యంతోనే చేపట్టాలన్నారు. నూతనంగా ఓటు హక్కు పొందిన యువతకు ఓటర్ల ఫోటో గుర్తింపు కార్డులు నూటికినూరు శాతం జారీ చెయ్యాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, నూజివీడు సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, జంగారెడ్డిగూడెం ఆర్డీవో బి.వి.రమణ, కెఆర్ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టరు కె.భాస్కర రావు, ఏపి ఐఐసి జోనల్ మేనేజరు కె.బాబ్జీ, జెడ్పీ సిఈవో యం.శ్రీహరి, ఇఆర్వోలు యం.వీర్రాజు, వి.శ్రీనివాసులు రెడ్డి, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు ఏ.రత్నకాంత్ (బహుజన సమాజ్ పార్టీ బియస్ పి), నెరుసు నెలరాజు(బిజెపి), డి.యన్.వి.డి. ప్రసాదు (సిపిఐ (యం), మోరు వెంకట నాగరాజు ( జనసేన), యు. బాలానందం, యస్.అచ్యుత బాబు (టిడిపి), వి.స్టాన్లీబాబు ( వైయస్ఆర్ సిపి), తహశీల్దార్లు, జిల్లా కలెక్టరేటు సూపర్డెంట్లు, డిప్యూటీ తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# మామిళ్లపల్లె నరవ. దళితులకు సిపిఐ అండగా ఉంటాం..

**భూ కబ్జాదారులకు అండగా ?? రెవిన్యూ కార్యాలయాన్ని అవినీతికి కేరాఫ్ గా మార్చడం సిగ్గుచేటు**

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరశేఖర్ రెవిన్యూ అధికారులపై ఆగ్రహం**



బద్వేల్/నెల్లూరు **అక్షర విజేత** : : కలసపాడు మండలం మారేళ్ళ పల్లె నరవ దళితులకు. కుత వేటు దూరములో ఉన్నటువంటి 2707/లో సుమారు 285 ఎకరాలు ప్రభుత్వ బంజరు భూమి ఉండగా ,, గత ప్రభుత్వంలో ఉన్నటువంటి వైసీపీ నాయకులు యదేచ్ఛగా రాత్రికి రాత్రి జెసిబిలు , డోజర్లు పెట్టి చదును చేసి, బొప్పాయి ,జామ, మామిడి తోటలు పండిస్తున్నప్పటికీ రెవెన్యూ అధికారులకు కనపడలేదా అని, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక



సంఘం ( బికేఎంయు) కడప జిల్లా అధ్యక్షులు వీరశేఖర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.బుధవారం సిపిఐ - వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కబ్జా అయిన ప్రభుత్వ భూములను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండలు పిండిని చేస్తూ మండల ప్రముఖ వైసీపీ నాయకులు అయినా పురుషోత్తం రెడ్డి , రెవెన్యూ అధికారులను లోపరుచుకుని అధికార ఆర్థిక అండదండలతో, భూములు కొల్లగొట్టినప్పటికీ ఎందుకు రెవిన్యూ అధికారులు స్పందించడం లేదని తక్షణమే ఆ భూముల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి , సివిల్ క్రిమినల్ కేసులు నమోదు చేయాలని లేకుంటే సోమవారం నుండి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. మండలంలో ఇదేవిధంగా అన్ని గ్రామాల్లో కూడా భూ అక్రమంలో జరుగుతున్నాయని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు అడవి భూములను కాపాడుతామని, ఒకవైపు ప్రగల్బాలు పలుకుతూ ఉంటే దాదాపు 280 ఎకరాల అటవీ భూమికి రెక్కలు వస్తే రెవెన్యూ అధికారులు కానీ అటవీ అధికారులు చోద్యం చూస్తున్నారు అని వాస్తవానికి నరవ దళిత దళితవాడలో 50 సంవత్సరాలుగా నివాసముంటున్నప్పటికీ ఏ ఒక్క దళితునికి రెండు ఎకరాల ప్రభుత్వ భూమి మూడు సెంట్లు స్థలం దక్కలేదని ఆ దళితులకు భూములు ఇళ్ల స్థలాలు ఇచ్చేంతవరకు అవిశ్రాంత పోరాటం నిర్వహిస్తామని రెవిన్యూ అధికారులు ఇవ్వకపోతే ప్రభుత్వ భూముల్లో ఎర్రజెండాలు పార్టీ ప్రతి పేదవాడికి మేమే పద్దుతామని ఆయన హెచ్చరించారు.కలసపాడు రెవెన్యూ కార్యాలయంలో వీఆర్వో, ఆర్ ఐ, తాసిల్దారి వరకు ముడుపులు తీసుకోవడం పరిపాటిగా మారిందని , అందుకే ఇంత పెద్ద ఎత్తున భూ ఆక్రమణలు జరుగుతున్నాయని వీటిపై బద్వేల్ రెవిన్యూ డివిజనల్ అధికారి ఒక టాస్ స్పోర్ఫ్ టీం ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్, సహాయ కార్యదర్శి పి.వి.రమణ, కలసిపాడు మండల కార్యదర్శి సునీల్, వ్యవసాయ కార్మిక సంఘం ఏరియా అధ్యక్షులు పొంగూరు నాగరాజు, ఏరియా కార్యవర్గ సభ్యులు రవికుమార్, కేశవ, సనమాల చెన్నయ్య, సఫా, చాంద్ భాష, చిన్నప్ప,,, గ్రామ ప్రజలు హృదయ రాజు, బాలయ్య, వీరేంద్ర చంద్రశేఖర్, అభినయ్, పెద్ద నాగయ్య, మరియమ్మ, జ్యోతి, రమేష్ కొత్తపల్లి భాస్కరు అదేక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు

# సాగువిధానాల మార్పుతోనే లిసాగువిధానాల మార్పుతోనే రాష్ట్ర వ్యవసాయరంగానికి.. రైతాంగానికి లబ్ధి : ప్రత్తిపాటి

**ఐదు మంత్రాలతో రాష్ట్ర వ్యవసాయరంగాన్ని లాభాల పట్టిస్తేనే రైతులకు మేలు**

**సాగు విధానాలు మార్చి, రైతాంగానికి మేలు చేయాలన్నదే చంద్రబాబు ఆలోచన.**

**రైతు సంతోషం కోసమే ఆర్థిక ఇబ్బందుల్ని లక్ష్యపెట్టకుండా ముఖ్యమంత్రి సాగుకు అండగా ఉంటున్నారు.**

**పీఎం కిసాన్ - అన్నదాతా సుఖీభవ నిధుల విడుదల కార్యక్రమంలో మాజీమంత్రి ప్రత్తిపాటి.**





చిలకలూరిపేట **అక్షర విజేత** : సూపర్ సిక్స్ హామీల్లో ప్రధానమైన అన్నదాతా సుఖీభవ పథకం కింద అర్హులైన రైతులకు ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్రప్రభుత్వ సాయానికి తోడు అదనంగా ఆర్థికసాయం అందిస్తున్నారని, అప్పులు, వడ్డీలు ఇతరత్రా ఇబ్బందులున్నా ఇచ్చిన మాట ప్రకారం అన్నదాతలకు న్యాయం చేస్తున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. బుధవారం ఆయన చిలకలూరిపేట పట్టణంలోని మార్కెట్ యార్డ్ లో రైతులు, కూటమినేతలు, కార్యకర్తల సమక్షంలో నిర్వహించిన పీఎం కిసాన్ %-% అన్నదాతా సుఖీభవ నిధుల విడుదల కార్యక్రమంలో రైతుల బ్యాంకు ఖాతాలకు నిధులు జమచేశారు. రైతులు అన్నదాతా సుఖీభవ కార్యక్రమాన్ని వీక్షించేలా మార్కెట్ యార్డ్ ఆవరణలో ఎల్ఈడీ స్క్రీన్స్ ఏర్పాటు చేయించిన ప్రత్తిపాటి వారితో కలిసి కడప జిల్లా పెండ్లిమర్రిలో ముఖ్యమంత్రి పాల్గొన్న అన్నదాతా సుఖీభవ నిధుల విడుదల కార్యక్రమాన్ని కాసేపు వీక్షించారు. రెండో విడత అన్నదాతా సుఖీభవ కింద నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 21,669 మంది రైతులకు 14.13 కోట్లు అందించినట్టు ప్రత్తిపాటి చెప్పారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. సాగువిధానాలు మారితేనే రాష్ట్ర వ్యవసాయరంగం సుదీర్ఘకాలం నిలుస్తుందని, రైతులకు లాభాలు వస్తాయని, ఈ దిశగా ముఖ్యమంత్రి రైతాంగాన్ని సన్నద్ధం చేస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు. దానిలో భాగంగా పంచ (ఐదు) మంత్రాల విధానాన్ని కూటమిప్రభుత్వం రైతాంగానికి పరిచయం చేస్తోందన్నారు. ఐదు విధానాలతో అధిక ఆదాయం.. వ్యవసాయరంగ ప్రగతినీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, సాగులో సాంకేతికత వినియోగం, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్ధతు అనే 5 విధానాల్ని రైతాంగం అమలుచేసినప్పుడే ఆంధ్రప్రదేశ్ రైతన్నలు మంచి లాభాలు పొందుతారని, రాష్ట్ర వ్యవసాయరంగం వేగంగా ప్రగతిబాట పడుతుందని ప్రత్తిపాటి సూచించారు. సాగుతీరు మారాలి.. అన్నదాత బతుకు మారాలన్నదే చంద్రబాబు లక్ష్యమని, అప్పుడే అన్నిరంగాలకు ధీటుగా రాష్ట్ర వ్యవసాయరంగం ఉజ్వలంగా పురోగమిస్తుందన్నారు.

చంద్రబాబు నాయకత్వం ప్రపంచ దిగ్గజ సంస్థలను ఏపీవైపు చూసేలా చేసిందివిశాఖ సీఐఐ సమ్మిట్ ద్వారా చంద్రబాబు నాయకత్వం ప్రపంచ దిగ్గజ సంస్థలు, కంపెనీలను రాష్ట్రం వైపు చూసేలా చేసిందన్న ప్రత్తిపాటి, 13 లక్షల కోట్లకు మించిన పెట్టుబడుల ఆకర్షణతో 16లక్షలకు పైగా ఉద్యోగాల కల్పనకు బీజం పడిందన్నారు. ప్రభుత్వం పరిశ్రమలు, సంస్థలతో చేసుకున్న ఒప్పందాల్లో ప్రతి జిల్లాకు ప్రాధాన్యత ఇవ్వడం, 3 ప్రాంతాల్లో సమానంగా పెట్టుబడులు పెట్టేలా చూడటం జరిగిందన్నారు. డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ ప్రభుత్వం వల్లే రాష్ట్రం వేగంగా ప్రగతి సాధిస్తోందని, ప్రజలు చంద్రబాబు నాయకత్వాన్ని బలంగా విశ్వసించినప్పుడే ఏపీ దేశానికే తలమానికంగా నిలుస్తుందని ప్రత్తిపాటి చెప్పారు. కూటమి ప్రభుత్వం సుదీర్ఘకాలం అధికారంలో ఉన్నప్పుడే అన్నివర్గాల ప్రజల భవిష్యత్ బాగుంటుం దన్నారు. విషప్రచారంతో కూటమిప్రభుత్వాన్ని విచ్ఛిన్నం చేయాలని చూస్తున్న వైసీపీ, జగన్ ఆలోచనల్ని ప్రజలు నిర్ద్వందంగా తిప్పికొట్టాలని ప్రత్తిపాటి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, నియోజకవర్గ అధ్యక్షులు అంబటి సోంబాబు, కందుల రమణ, ఇనగంటి జగదీష్, కూటమి ముఖ్య నాయకులు, అగ్రికల్చర్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు. వ్యవసాయరంగానికి.. రైతాంగానికి లబ్ధి : ప్రత్తిపాటిలి సూపర్ సిక్స్ హామీల్లో ప్రధానమైన అన్నదాతా సుఖీభవ పథకం కింద అర్హులైన రైతులకు ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్రప్రభుత్వ సాయానికి తోడు అదనంగా ఆర్థికసాయం అందిస్తున్నారని, అప్పులు, వడ్డీలు ఇతరత్రా ఇబ్బందులున్నా ఇచ్చిన మాట ప్రకారం అన్నదాతలకు న్యాయం చేస్తున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. బుధవారం ఆయన చిలకలూరిపేట పట్టణంలోని మార్కెట్ యార్డ్ లో రైతులు, కూటమినేతలు, కార్యకర్తల సమక్షంలో నిర్వహించిన పీఎం కిసాన్ అన్నదాతా సుఖీభవ నిధుల విడుదల కార్యక్రమంలో రైతుల బ్యాంకు ఖాతాలకు నిధులు జమచేశారు. రైతులు అన్నదాతా సుఖీభవ కార్యక్రమాన్ని వీక్షించేలా మార్కెట్ యార్డ్ ఆవరణలో ఎల్ఈడీ స్క్రీన్స్ ఏర్పాటు చేయించిన ప్రత్తిపాటి వారితో కలిసి కడప జిల్లా పెండ్లిమర్రిలో ముఖ్యమంత్రి పాల్గొన్న అన్నదాతా సుఖీభవ నిధుల విడుదల కార్యక్రమాన్ని కాసేపు వీక్షించారు. రెండో విడత అన్నదాతా సుఖీభవ కింద నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 21,669 మంది రైతులకు 14.13 కోట్లు అందించినట్టు ప్రత్తిపాటి చెప్పారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. సాగువిధానాలు మారితేనే రాష్ట్ర వ్యవసాయరంగం సుదీర్ఘకాలం నిలుస్తుందని, రైతులకు లాభాలు వస్తాయని, ఈ దిశగా ముఖ్యమంత్రి రైతాంగాన్ని సన్నద్ధం చేస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు. దానిలో భాగంగా పంచ (ఐదు) మంత్రాల విధానాన్ని కూటమిప్రభుత్వం రైతాంగానికి పరిచయం చేస్తోందన్నారు.ఐదు విధానాలతో అధిక ఆదాయం.. వ్యవసాయరంగ ప్రగతినీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, సాగులో సాంకేతికత వినియోగం, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్ధతు అనే 5 విధానాల్ని రైతాంగం అమలుచేసినప్పుడే ఆంధ్రప్రదేశ్ రైతన్నలు మంచి లాభాలు పొందుతారని, రాష్ట్ర వ్యవసాయరంగం వేగంగా ప్రగతిబాట పడుతుందని ప్రత్తిపాటి సూచించారు. సాగుతీరు మారాలి.. అన్నదాత బతుకు మారాలన్నదే చంద్రబాబు లక్ష్యమని, అప్పుడే అన్నిరంగాలకు ధీటుగా రాష్ట్ర వ్యవసాయరంగం ఉజ్వలంగా పురోగమిస్తుందన్నారు.చంద్రబాబు నాయకత్వం ప్రపంచ దిగ్గజ సంస్థలను ఏపీవైపు చూసేలా చేసిందివిశాఖ సీఐఐ సమ్మిట్ ద్వారా చంద్రబాబు నాయకత్వం ప్రపంచ దిగ్గజ సంస్థలు, కంపెనీలను రాష్ట్రం వైపు చూసేలా చేసిందన్న ప్రత్తిపాటి, 13 లక్షల కోట్లకు మించిన పెట్టుబడుల ఆకర్షణతో 16లక్షలకు పైగా ఉద్యోగాల కల్పనకు బీజం పడిందన్నారు. ప్రభుత్వం పరిశ్రమలు, సంస్థలతో చేసుకున్న ఒప్పందాల్లో ప్రతి జిల్లాకు ప్రాధాన్యత ఇవ్వడం, 3 ప్రాంతాల్లో సమానంగా పెట్టుబడులు పెట్టేలా చూడటం జరిగిందన్నారు. డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ ప్రభుత్వం వల్లే రాష్ట్రం వేగంగా ప్రగతి సాధిస్తోందని, ప్రజలు చంద్రబాబు నాయకత్వాన్ని బలంగా విశ్వసించినప్పుడే ఏపీ దేశానికే తలమానికంగా నిలుస్తుందని ప్రత్తిపాటి చెప్పారు. కూటమి ప్రభుత్వం సుదీర్ఘకాలం అధికారంలో ఉన్నప్పుడే అన్నివర్గాల ప్రజల భవిష్యత్ బాగుంటుం దన్నారు. విషప్రచారంతో కూటమిప్రభుత్వాన్ని విచ్ఛిన్నం చేయాలని చూస్తున్న వైసీపీ, జగన్ ఆలోచనల్ని ప్రజలు నిర్ద్వందంగా తిప్పికొట్టాలని ప్రత్తిపాటి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, నియోజకవర్గ అధ్యక్షులు అంబటి సోంబాబు, కందుల రమణ, ఇనగంటి జగదీష్, కూటమి ముఖ్య నాయకులు, అగ్రికల్చర్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు ప్రసవానికి కారణాలేమిటి..?



సాధారణంగా శిశువు గర్భంలో కనీసం 37 వారాలు ఉంటేనే ఉత్తమం అని చెబుతారు వైద్యనిపుణులు. కానీ, 37 వారాలు నిండకముందే శిశువు జన్మిస్తే దానిని ముందస్తు ప్రసవం లేదా ప్రీ-టర్మ్ బర్త్ అంటారు. ఇలా పుట్టిన శిశువులు అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొనే ప్రమాదం ఉంటుంది. అసలు ముందస్తు ప్రసవానికి గల కారణాలు ఏమిటి? ఈ విషయంలో గర్భిణులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? అనే అంశాలపై ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ స్పందన పసుపులేటి సాక్షి లైఫ్ అందించారు. ఆ విశేషాలను ఈ కింది వీడియో చూసి తెలుసుకోండి.. ఇది కూడా చదవండి..వర్షాకాలంలో తప్పనిసరిగా తీసుకోవాల్సిన కొన్ని కూరగాయలుఇది కూడా చదవండి..ఆహారంలో అవకాడోను ఎలా చేర్చుకుంటే మరిన్ని ఆరోగ్య ప్రయోజనాలు అంటే..?ముందస్తు ప్రసవానికి ప్రధాన కారణాలు %ముందస్తు ప్రసవం జరగడానికి కొన్ని నిర్దిష్ట కారణాలు ఉంటాయి. కొన్నిసార్లు కారణాన్ని కచ్చితంగా గుర్తించలేకపోవచ్చు,ఈ అంశాలు ముందస్తు ప్రసవం ప్రమాదాన్ని పెంచుతాయి.గత చరిత్ర %గతంలో ఎప్పుడైనా ముందస్తు ప్రసవం జరిగి ఉంటే, ఈసారి కూడా అదే జరిగే అవకాశం ఎక్కువ.బహుళ గర్భాలు కవలలు లేదా అంతకంటే ఎక్కువ మంది శిశువులను మోస్తున్నప్పుడు ముందస్తు ప్రసవాలు సాధారణంగా జరుగుతాయి.గర్భాశయ సమస్యల % గర్భాశయ ముఖద్వారం త్వరగా తెరుచుకోవడం లేదా గర్భాశయంలో నిర్మాణపరమైన సమస్యలు న్నప్పుడు. మెటర్నల్ ఇన్ఫెక్షన్లు% మూత్ర నాళ ఇన్ఫెక్షన్లు (చిగుళ్ల ఇన్ఫెక్షన్లు, లేదా గర్భాశయంలోని ఇన్ఫెక్షన్లు వంటివి ముందస్తు డెలివరీకి ప్రేరేపించవచ్చు. గర్భం ధరించడానికి ముందు తల్లి బరువు చాలా తక్కువగా ఉండటం. ధూమపానం,మద్యపానం: గర్భధారణ సమయంలో ధూమపానం చేయడం లేదా మద్యం సేవించడం.దీర్ఘకాలిక వ్యాధులు.. తల్లికి మధుమేహం లేదా కిడ్నీ సమస్యలు ఉంటే. ఒక ప్రసవానికి, తదుపరి గర్భధారణకు మధ్య ఏడాది లోపు సమయం ఉంటే ప్రమాదం మరింతగా పెరుగుతుంది. ఐవీఎఫ్ ద్వారా గర్భం.. కొన్నిసార్లు అసిస్టెడ్ రిప్రొడక్టివ్ టెక్నాలజీ ఇది కూడా చదవండి..హెపటైటిస్ " ఏ" నివారించడంలో వ్యాక్సిన్ పాత్ర ఎంత..? ఇది కూడా చదవండి..కిడ్నీ వ్యాధి లక్షణాలు: ఈ సంకేతాలను అస్సలు నిర్లక్ష్యం చేయవద్దు..ఇది కూడా చదవండి..వర్షాకాలంలో అజీర్ణ సమస్యతో బాధపడుతున్నారా..? ఈ ఆహారాలను తినకండి..

గమనిక: ఇది కేవలం సమాచారంగా మాత్రమే భావించండి.. ఈ సమాచారం ఆధారంగా ఆరోగ్య సమస్యలకు సంబంధించిన నిర్ణయాలు తీసుకోవద్దు. అందుకోసం వైద్య నిపుణులను సంప్రదించండి..

## డయాబెటిస్ నిర్వహణలో ఆక్యుపంక్చర్ థెరపీ ఎలా పనిచేస్తుంది..?



సాక్షి లైఫ్: డయాబెటిస్ నిర్వహణలో ఆక్యుపంక్చర్ థెరపీ సానుకూల ప్రభావాన్ని చూపుతుందని అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఆక్యుపంక్చర్ ద్వారా గ్లూకోజ్ స్థాయిల మెరుగు పరుచవచ్చు. శరీరంలోని నిర్దిష్ట పాయింట్ల వద్ద సన్నని సూదులను గుచ్చడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలు మెరుగవుతున్నట్లు కొన్ని అధ్యయనాలలో తేలింది.ఇది కూడా చదవండి..ఓఆర్ఎస్ ఆరోగ్యానికి మంచిదేనా..? ఎనర్జీ డ్రింక్స్ వల్ల కలిగే అనారోగ్య సమస్యలు..? ఇది కూడా చదవండి..హార్ట్ ఎటాక్ తర్వాత తొలి 60 నిమిషాలు ఎందుకంత కీలకం..?ఇది కూడా చదవండి..రాత్రి 9 గంటల తర్వాత డిన్నర్ చేయడం వల్ల కలిగే నష్టాలు ఇవే..ఇన్సులిన్ సెన్సిటివిటీ పెరుగుదల: ఆక్యుపంక్చర్ చికిత్స ఇన్సులిన్ నిరోధకతను తగ్గించి, ఇన్సులిన్ సున్నితత్వాని పెంచడంలో సహాయపడుతుందని పరిశోధకులు కనుగొన్నారు. దీనివల్ల శరీరం ఇన్సులిన్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకోగలుగుతుంది. మధుమేహం తీవ్రమైతే వచ్చే నాడీ సమస్య (డయాబెటిక్ న్యూరోపతి) లక్షణాల నుంచి ఉపశమనం పొందడానికి కూడా ఆక్యుపంక్చర్ ఉపయోగపడుతుందని పరిశోధకులు చెబుతున్నారు.ఇన్సులిన్, గ్లూకోకార్టికాయిడ్ వంటి మధుమేహాన్ని ప్రభావితం చేసే హార్మోన్ల సమతుల్యతను సరిచేయడంలో ఆక్యుపంక్చర్ సహాయ పడుతుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఆక్యుపంక్చర్ థెరపీ మధుమేహానికి సంపూర్ణ నివారణ కాదు. ఇది ప్రధాన చికిత్సకు సహాయకారి మాత్రమే.మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవాలంటే ముందుగా ఆరోగ్యకరమైన జీవనశైలి, సరైన ఆహారం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం అత్యవసరం. మీరు డయాబెటిస్ చికిత్సలో భాగంగా ఆక్యుపంక్చర్ తీసుకోవాలని అనుకుంటే, ముందుగా ఎండోక్రినాలజిస్ట్ ను సంప్రదించి, వారి సలహా మేరకు మాత్రమే ఈ చికిత్స తీసుకోవాలి. ముఖ్యంగా నిపుణులైన ఆక్యుపంక్చర్ థెరపిస్ట్ ద్వారానే చికిత్స తీసుకోవడం ఉత్తమం.ఇది కూడా చదవండి..: మైక్రోప్లాస్టిక్స్ ముప్పును తొలగించే అస్త్రం.. 'చింతపండు'.. తాజా పరిశోధనలో వెల్లడి..ఇది కూడా చదవండి..కిడ్నీలు పనిచేయడం లేదని ఎలా తెలుసుకోవాలి..?ఇది కూడా చదవండి..%మానసిక ఆరోగ్యానికి ' చదివిన పుస్తకాలు మళ్లీ చదవడం' దివ్యౌషధం..ఇది కూడా చదవండి..విటమిన్ సి లోపించినప్పుడు కనిపించే ముఖ్య లక్షణాలు ఇవే..

గమనిక: ఇది కేవలం సమాచారంగా మాత్రమే భావించండి.. ఈ సమాచారం ఆధారంగా ఆరోగ్య సమస్యలకు సంబంధించిన నిర్ణయాలు తీసుకోవద్దు. అందుకోసం వైద్య నిపుణులను సంప్రదించండి.

## ధూపదీప నైవేద్యం స్కీం.. రూ. 5 వేల నుంచి రూ. 10 వేలకు పెంపు



దిశ, వెబ్ డెస్క్: దేవాలయాల, అర్చకులకు ఏపీ ప్రభుత్వంఆర్థిక సాయం చేస్తున్న విషయం తెలిసిందే. ధూపదీప నైవేద్యం కింద అర్హత ఉన్న ప్రతి దేవాలయం నిర్వహణకు నెలకు రూ.5 వేలు ఇస్తోంది. అటు అర్చకులకు గౌరవ భత్యం సైతం అందజేస్తోంది.

### ఏపీ సర్కార్ కీలక నిర్ణయం.. కు రూ.75 కోట్ల నిధులు మంజూరు

అయితే దేవాలయాల అభివృద్ధిపై ఈ రోజు దేవాదాయ శాఖ అధికారులతో మంత్రి ఆనం రామనారాయణ రెడ సమీక్ష నిర్వహించారు. దేవాలయాల్లో భక్తుల సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్ పోర్టల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆనం మాట్లాడుతూ కొత్తగా 141 ఆలయాలకు ధూపదీప నైవేద్యం స్కీమ్ వర్తింపజేస్తున్నట్లు తెలిపారు. నెలసరి చెల్లింపును రూ. 5 వేలు నుంచి రూ. 10 వేలకు పెంచుతున్నట్లు స్పష్టం చేశారు. ఈ స్కీమ్ కింద నెల్లూరు జిల్లాలో మొత్తం 58 ఆలయాలకు రూ. 118.45 కోట్లు విడుదల చేసినట్లు పేర్కొన్నా

## అనారోగ్యంతో బీజేపీ సీనియర్ నాయకుడు మృతి..



దిశ, జిన్నారం: గుమ్మడిదల మండలం బొంతపల్లికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు, స్టేట్ కౌన్సిల్ సభ్యుడు గిద్దె రాజు బ ు ద, ్ ఎా ం ్ ం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మరణంతో గ్రామంలో, పార్టీ శ్రేణుల్లో విషాదం నెలకొంది. గిద్దె రాజు బీజేపీలో దీర్ఘకాలంగా పనిచేసి, మంచి నాయకుడిగా గుర్తింపు పొందారు. ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తిగా, సమస్యలు చెప్పిన వారికి సహాయం చేసే స్వభావంతో ఆయన ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నారు. బొంతపల్లిలో అంత్యక్రియలు నిర్వహించగా, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు, ఆయనను అభిమానించే అనేక మంది హాజరై నివాళులు అర్పించారు. నిరుపేదల వివాహాలు, విందు కార్యక్రమాలకు తన వాటర్ ప్లాంట్ ద్వారా ఉచితంగా నీరు అందించేవారు. గిద్దె రాజు మృతి పట్ల ప్రజలు, నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

# సీవోపీడీతో ఊపిరితిత్తులు ఉక్కిరి బిక్కిరి..

సీవోపీడీ ఊపిరితిత్తులలో అవరోధాన్ని కలిగించే జబ్బు. ముఖ్యంగా చలికాలంలో దీని ప్రభావం తీవ్రంగా ఉంటుంది. కాలుష్యంలో తిరిగే, ఫ్యాక్టరీల్లో పనిచేసే, రసాయనిక, ఆభరణాలకు పూత పూసే వారిలో, స్మోకర్స్, పాసివ్ స్మోకర్స్‌లో ఇది ఎక్కువగా కనిపిస్తుందని వైద్యులు వివరించారు.

**- ధూమపానంతో తీవ్రం**

**- వాయునాళానికి అడ్డంకి**

**- నేడు వరల్డ్ సీవోపీడీ డే**



హైదరాబాద్ సిటీ: సీవోపీడీ ఊపిరితిత్తులలో అవరోధాన్ని కలిగించే జబ్బు. ముఖ్యంగా చలికాలంలో దీని ప్రభావం తీవ్రంగా ఉంటుంది. కాలుష్యంలో తిరిగే, ఫ్యాక్టరీల్లో పనిచేసే, రసాయనిక, ఆభరణాలకు పూత పూసే వారిలో, స్మోకర్స్, పాసివ్ స్మోకర్స్‌లో ఇది ఎక్కువగా కనిపిస్తుందని వైద్యులు వివరించారు. ప్రతీ ఏడాది నవంబరు 19వ తేదీని వరల్డ్ సీవోపీడీ డేగా నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది సీవోపీడీ డేను 'శ్వాస జీవితానికి అవసరం' అనే థీమ్‌తో ఊపిరితిత్తులపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా పాఠకుల కోసం ప్రత్యేక కథనం. ఛానల్ ఫాలో అవ్వండి

స్మోకర్స్‌లో ఎక్కువగా కనిపించే క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డీసీజ్ (సీవోపీడీ) ఇప్పుడు అందరిలో కనిపిస్తుంది. నగరంలో కాలుష్యం పెరిగిపోవడంతో సీవోపీడీ బాధితుల సంఖ్య పెరిగిపోయింది. సిగరెట్ తాగే వారిలో 20 శాతం మంది ఈ సమస్యతోబాధపడుతున్నారని వైద్యులు తెలిపారు. ప్రతీనెల కనీసం 150 నుంచి 250 మంది సీవోపీడీ బాధితులకు చికిత్స చేస్తున్నామని చెప్పారు. ప్రతీనెల 10 నుంచి 20 కేసులు కొత్తవిఉంటున్నాయని వివరించారు.సిగరెట్ తాగి విడిచే పొగనుపీల్చడంవల్లపాసివ్ స్మోకర్స్‌లో ఇదిమరింత ప్రాణాంతకమవుతుందని అంటున్నారు.చైన్ స్మోకర్స్, పది, పదిహేనేళ్ల పాటు సిగరెట్ తాగుతున్న వారిలో ఈ జబ్బు వచ్చే ప్రమాదం ఉందంటున్నారు. 15 ఏళ్ల వయస్సులో సిగరెట్ తాగడం అలవాటు చేసుకుంటే 25 నుంచి 30 ఏళ్ల వయస్సు వచ్చేసరికి సీవోపీడీ జబ్బు కనిపిస్తుందని వైద్యులు తెలిపారు.%వాయునాళాలు సన్నబడతాయి



సీవోపీడీ వల్ల ఊపిరితిత్తుల లోపలికి, బయటకు గాలిని సరఫరా చేసే వాయు నాళాలు సన్నబడతాయని వైద్యులు వివరించారు. దీనివల్ల పీల్చుకునే గాలి తక్కువగా ఉంటుందని, గాలిని బయటకు పంపలేరని చెప్పారు. వాయునాళాలు సన్నబడడం వల్ల ఊపిరితుత్తులు బరువుగా ఉన్నట్లు, ఛాతి పట్టేసినట్లు, శ్వాస ఆడనట్లుగా అనిపిస్తుందని చెప్పారు. ఆస్తమా, నుమోనియా వంటి శ్వాసకోశ వ్యాధులతో బాధపడే వారిలో ఈ జబ్బు తీవ్రత ఎక్కువగా ఉంటుందన్నారు. శ్వాసకోశ వ్యాధులు ఉన్న వారు క్రమం తప్పకుండా మందులు వాడాలని వైద్యులు సూచిస్తున్నారు.

కారణాలుజిధూమపానం, వాయు కాలుష్యం, ఊపిరితిత్తుల సమస్యలు పెరగడం, ఆస్తమా, బాల్యంలో అంటువ్యాధులు రావడం వంటివి సీవోపీడీకి కారణాలుగా కనిపిస్తున్నాయి. దీనివల్ల శ్వాసకోశ ఇబ్బందులు, గుండె ఆగిపోవడం, ఊపితిత్తుల కేన్సర్, ఊపిరితిత్తుల ధమనులలో అధిక రక్తపోటు, డిప్రెషన్ వంటి సమస్యలు వస్తాయి. వైద్యుల సలహా మేరకు మందులు వాడడం, ఫిజియోథెరపీ వంటి వాటితో సీవోపీడీకి చెక్ పెట్టవచ్చన్నారు.

గుండె జబ్బుల తర్వాత తీవ్రమైనది2019 గ్లోబల్ బర్డెన్ ఆఫ్ డిసీజ్ అధ్యయనం ప్రకారం భారతదేశంలో దాదాపు 37.8 మిలియన్ల మంది సీవోపీడీతో బాధపడుతున్నారు. గుండె జబ్బు తర్వాత తీవ్రమైనది. జీవనశైలి మార్పులతో దీనిని నియంత్రించవచ్చు. ధూమపానం మానేయడం, పొగ, దుమ్ముకు దూరంగా ఉండటం, నడక, శ్వాస వ్యాయామాలు చేయడంతోపాటు టీకాలు వేసుకోవాలి.- డాక్టర్ ప్రవీణ్ కోటిపల్లి, పల్మనాలజిస్టు,

మల్లారెడ్డి నారాయణ మల్టీస్పెషాలిటీ ఆస్పత్రిపరీక్ష ద్వారా నిర్ధారణవిపరీతమైన దగ్గు రావడం, దగ్గులో శ్లేష్మం వస్తే, ఊపిరి పీల్చడంలో ఇబ్బందిగా అనిపించడం. జలుబు, ఛాతి ఇన్‌ఫెక్షన్ తగ్గకపోవడం, మెట్లు ఎక్కుతుంటే ఆయాసం వస్తే సీవోపీడీగా అనుమానించాలి. శ్వాసకోశ సమస్యలు తీవ్రంగా ఉన్నా, మందులు వాడినా దగ్గు, జలుబు తగ్గకపోతే లంగ్ ఫక్షనింగ్ టెస్టు చేయించుకుంటే ఊపిరితిత్తుల పనితీరు తెలుస్తుంది.

## చలికాలంలో గీజర్ వాడుతున్నారా..? ఇలా చేయకపోతే ప్రమాదంలో పడ్డట్టే!

దిశ, ఫీచర్స్ : అసలే చలికాలం.. రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. దీంతో చాలా మంది ఉదయంపూట వేడినీళ్లతోనే స్నానం చేయడానికి మొగ్గు చూపుతున్నారు. అందుకోసం గీజర్లు, వాటర్ హీటర్లు వాడుతున్నారు. అయితే వీటిని సక్రమంగా వాడకపోతే ఎలక్ట్రిక్ షార్ట్ సర్క్యూట్ వంటి ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంటుంది. కాబట్టి తగిన కేర్ తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

### ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఇప్పుడు చూద్దాం.

సోలార్ ప్యానెల్స్‌కు ప్రత్యామ్నాయం.. అల్ట్రా థిన్ సోలార్ సెల్స్!

లివేడి నీటితో స్నానం చేసేందుకుని కొంతమంది ముందుగానే గీజర్ ఆన్ చేసి, స్నానం చేశాక కూడా ఎక్కువసేపు అలాగే వదిలేస్తుంటారు. ఇలా చేయడం ప్రమాదకరం అంటున్నారు నిపుణులు. దీంతో గీజర్ చాలా హీట్ ఎక్కుతుంది. దాని ఎఫెక్ట్ వల్ల గీజర్‌కు కనెక్ట్ అయి ఉన్న ఎలక్ట్రికల్ వైర్లు కూడా వేడెక్కి సమస్యలు తలెత్తవచ్చు. కొన్నిసార్లు గీజర్ పేలిపోవచ్చు. కాబట్టి స్నానం చేయగానే వెంటనే ఆఫ్ చేయాలి. న్యూరాలజికల్ వ్యాధులకు కొత్త పరిష్కారం.. 'సర్క్యులెట్రానిక్స్' సాంకేతికత!లివస్తువు ఏదైనా కొంతకాలానికి రిపేరుకు వస్తుంది. గీజర్ అందుకు అతీతం కాదు. కాబట్టి ఆర్నెల్లకో, ఏడాదికో చెక్ చేస్తూ ఉండాలి. ఏడాదికోసారి సర్వీస్ చేయించాలి. అలాగే గీజర్‌కు కనెక్ట్ చేసి ఉండే వైర్లు పాడైపోతే గనుక వెంటనే మార్చాలి. వాల్వ్‌లో లీకేజీలు లేకుండా చూసుకోవాలి. అయితే ఇవన్నీ మీరు సొంతంగా చేయడం రిస్క్‌తో కూడిన పని, కాబట్టి ఎలక్ట్రీషియన్ ద్వారా చేయించాలని నిపుణులు సూచిస్తున్నారు.

### హైదరాబాద్‌లో పెరుగుతున్న విడాకుల కల్చర్



లిపాత గీజర్‌లోని వివిధ పార్ట్స్ పాడైపోయి ఉంటే షార్ట్ సర్క్యూట్ అయ్యే అవకాశం ఉంటుంది. కాబట్టి అప్పుడప్పుడూ చెక్ చేయించాలి. అలాగే ట్యాంక్‌లో నీళ్లు లేప్పుడు గీజర్ ఆన్ చేస్తే పాడైపోవచ్చు. ఇంట్లో గీజర్ ఆన్ చేసి ఉన్నప్పుడు ఎక్కువ పవర్ తీసుకునే ఇతర పరికరాలను కూడా వాడకూడదు. దీనివల్ల గీజర్ సిస్టమ్‌పై ఒత్తిడి పెరిగి త్వరగా పాడయ్యే చాన్స్ ఉంటుంది. హీటింగ్ ఎలిమెంట్ అరిగిపోయినా దానిపై మినరల్స్ పేరుకుపోయినా వెంటనే మార్చడం బెటర్.

### బాబోయ్ పిల్లలు.. కోప్పడకండి.. ఇలా చేయండి !

లిగీజర్ ప్రెజర్ ఎక్కువ స్థాయిలో ఉంటే ప్రమాదాలు జరిగే చాన్స్ ఉంటుంది. అందుకే ఆటోమేటిక్‌గా ప్రెజర్ రిలీజ్ చేసే సేఫ్టీ వాల్వ్ ఇన్‌స్టాల్ చేయించడం ఉత్తమం. అలాగే విద్యుత్ సరఫరాలో హెచ్చు తగ్గులు సంభవిస్తుంటే గీజర్ ఆఫ్ చేయడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. ఇక దుమ్ము, ధూళి, తేమ వంటి వాటి నుంచి రక్షణకోసం గీజర్‌పై కవర్ సెట్ చేయించడం మంచిది. తుప్పు పట్టినట్లు గమనిస్తే ఆ గీజర్‌ను వాడకపోవడమే బెటర్. ప్రస్తుతం స్పెషల్ ఫీచర్లు కలిగిన గీజర్లు మార్కెట్లో చాలానే లభిస్తున్నాయి. నీళ్లు వేడి కాగానే ఆటోమేటిగ్గా ఆఫ్ అయ్యే టైమర్ ఫీచర్ ఉన్న గీజర్‌ను వాడాలని నిపుణులు సూచిస్తున్నారు.

## పెళ్లి చేసుకోకపోతే పెరుగుతున్న ముందస్తు మరణాలు.. అధ్యయనాల్లో షాకింగ్ నిజాలు

దిశ, ఫీచర్స్ : గాలి, నీరు, ఆహారం మాదిరిగానే మానవ జీవితంలో పెళ్లి కూడా అవసరం. అలాగనీ అందరూ కచ్చితంగా పెళ్లిళ్లు చేసుకోవాలనే రూలేం లేదు. ఎవరిష్టం వాళ్లది. ఎవరి జీవితం ఎలా ఉండాలో ఎవరికి వారు ఆలోచించి నిర్ణయించుకోవాల్సిందే. అయితే పెళ్లి.. జీవితంపై దాని ప్రభావం విషయానికి వస్తే మాత్రం.. ఒక తాజా అధ్యయనం పలు ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది. జీవితకాలంలో పెళ్లి చేసుకున్న వ్యక్తులతో పోలిస్తే.. చేసుకోనటువంటి వ్యక్తులు సాధారణ ఆయుష్షుకంటే ముందుగానే మరణించే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తెలిపింది. ఆ వివరాలేంటో చూద్దాం పదండి. చలికాలంలో గీజర్ వాడుతున్నారా..? ఇలా చేయకపోతే ప్రమాదంలో పడ్డట్టే!కాలిఫోర్నియా యూనివర్సిటీ శాస్త్రవేత్తలు రాబర్ట్ కప్లాన్ అండ్ రిచర్డ్ క్రానిక్) నేతృత్వంలోని ఒక కొత్త పరిశోధన ప్రకారం.. మ్యారీడ్ పీపుల్‌తో పోలిస్తే, అన్‌మ్యారీడ్ పీపుల్స్‌లో డెత్ రిస్క్ 8.77% ఎక్కువ. కొన్ని వయసుల వారీలో ఇది 58% వరకు కూడా ఉంటోంది. పెళ్లికాని వ్యక్తులు క్రమం తప్పకుండా వ్యాయామాలు చేసినా, తర్వాతి జీవితంలో అధిక బరువు పెరగపోయినా వర్తిస్తుంది. అధ్యయనంలో భాగంగా పరిశోధకులు 1989లో జరిగిన నేషనల్ హెల్త్ ఇంటర్వ్యూ సర్వేలో పాల్గొన్న సుమారు 67,000 మంది అమెరికన్ అడల్ట్స్‌కు డేటాను, 1997 నేషనల్ డెత్ ఇండెక్స్‌తో ముడిపెట్టి విశ్లేషించారు. అయితే లేటుగా వివాహం చేసుకునే వారికి ఇది వర్తించదు. జీవితంలో ఎప్పటికీ



పెళ్లిచేసుకోకుండా ఉండే వారికి మాత్రమే ఈ ప్రమాదం పొంచి ఉందని అధ్యయనం తెలిపింది.

సోలార్ ప్యానెల్స్‌కు ప్రత్యామ్నాయం.. అల్ట్రా థిన్ సోలార్ సెల్స్!కారణాలు.. వయసు ప్రభావంపెళ్లి చేసుకోని వారిలో పెరుగుతున్న డెత్ రిస్క్‌ను వయసు, జెండర్ వారీగా అంచనా వేసిన అధ్యయనం 44 ఏళ్లలోపు వయసుగల వారిలో 2.12 రెట్లు మరణాలు యాక్సిండెంట్స్, హెచ్ఐవీ, ఇతర అనారోగ్యాలు వంటి కారణాలతో సంభివిస్తున్నాయి. ఆ తర్వాత కూడా దీంతోప్పాట వివాహం వల్ల లభించే భావోద్వేగ మద్దతు, సామాజిక బంధాలు, వయసు, పేదరికం, ఆదాయం లేకపోవడం, మానసిక స్థిరత్వం లేకపోవడం, సోషల్ ఐసోలేషన్, అధిక రక్తపోటు పెరగడం లేదా కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉండటం వంటివి పెళ్లికాని వారిలో అర్లీ డెత్ రిస్క్ పెరగడానికి దారితీస్తున్నాయని అధ్యయనం పేర్కొన్నది. మహిళల్లో కూడా ఈ ప్రభావం ఉన్నప్పటికీ, పురుషుల్లో ఎక్కువగా కనిపిస్తున్నదని అధ్యయనం తెలిపింది. ఇక విడాకులు తీసుకున్న వారిలోనూ ఈ ప్రభావం ఉన్నప్పటికీ, జీవితాంతం పెళ్లిచేసుకోని వారిలోనే అధికంగా ఉంటోందని పేర్కొన్నది.న్యూరాలజికల్ వ్యాధులకు కొత్త పరిష్కారం.. 'సర్క్యులెట్రానిక్స్' సాంకేతికత!భారత దేశంలో..ప్రపంచంలోనే కాదు, భారత దేశంలోనూ వివాహ బంధం వ్యక్తుల దీర్ఘాయుష్షుపై ప్రభావం చూపుతున్నదని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. వివాహం చేసుకున్నవారితో పోలిస్తే, ఒంటరిగా ఉన్నవారిలోఘిఉతీఅవఎ, ఎఱజశీఉవఎ శీట డెత్ రిస్క్ 20-30% ఎక్కువగా ఉంటున్నదని 2022 నాటి %పేర్కొన్నది. పెళ్లి చేసుకోనివారిలో సామాజిక మద్దతు, మానసిక స్థిరత్వం, ఆరోగ్య సంరక్షణ వంటివి లేకపోవడంతో ఇలా జరుగుతున్నట్లు తెలిపింది. 2016 %దీజ స్టడీ ప్రకారం కూడా 60 ఏండ్ల తర్వాత వయసులో పెళ్లి అయిన వారితో పోలిస్తే.. పెళ్లికాని వ్యక్తుల్లో, ముఖ్యంగా మహిళల్లో క్రానిక్ డిసీజెస్ (షుగర్, బ్లడ్ ప్రెజర్) వంటి మరణాలు 15-25% ఎక్కువ. ఒంటరితనం, ఆర్థిక సమస్యలు, మెంటల్ స్ట్రెస్‌వల్ల ఇలా జరుగుతున్నది.

## ఈ రోజు రాశి ఫలాలు (19-11-2025) మేష రాశి:



నేడు మీ దగ్గరి వాళ్లతో అన్ని విషయాలు పంచుకునే అవకాశం ఉంది. కానీ జాగ్రత్తగా మెలగండి. మీ బెటర్ హాఫ్‌తో చక్కని సమయం గడుపుతారు. ఏ సమస్యనైనా సులువుగా పరిష్కరిస్తారు. అక్క చెల్లెలు, అన్నదమ్ములతో సినిమాకు రాత్రి సమయంలో ఎక్కువగా మాట్లాడుతుంటారు. హెల్త్ విషయంలో జాగ్రత్త పడాల్సి ఉంటుంది.

వృషభ రాశి:ప్రశాంతత కోసం పార్కుకు వెళ్లారు. కానీ అక్కడ కూడా తెలియని వారితో ఏదో ఒక విషయంలో వాగ్వాదం జరుగుతుంది. నేడు పక్షులకు గింజలు వేస్తే మంచి జరుగుతుంది.

మిథున రాశి:మీకు తెలియకుండానే ఖర్చులు కూడా పెరుగుతుంటాయి. మంచి ఆలోచనలతో మీరే కాకుండా ఎదుటివారిని కూడా సంతోష పెడతారు. ఏ కార్యక్రమాలైన మీ అంచనాలకు మించి లబ్ధిని చేకూరుస్తాయి.

కర్కాటక రాశి:ఆర్థికంగా నష్టపోతారు. భవిష్యత్తు ప్రణాళికలు వేసుకోవడానికి వెనకడుగు వేస్తారు. కాగా పెద్దల సలహాలు తీసుకోవడం మేలు. కొన్ని విషయాలు మిమ్మల్ని ఒత్తిడికి గురి చేస్తుంటాయి. మీ భాగస్వామితో కలిసి మెలిసి ఉంటారు. డబ్బు ఎక్కువగా ఖర్చు పెడతారు.

సింహ రాశి:ఒంటరిగా గడపడానికి ఇష్టపడతారు. మీరు పని చేసే కంపెనీలో ముఖ్యమైన స్థానాన్ని పొందుతారు. ఫ్రెండ్‌తో కలిసి సినిమాకు వెళ్తారు. మీ భాగస్వామి మిమ్మల్ని క్లిష్ట పరిస్థితుల నుంచి బయటకు రావడానికి చాలా హెల్ప్ చేస్తారు. రాశి వారి ఆర్థిక పరిస్థితులు పుంజుకుంటాయి.

కన్యా రాశి:మీ ఫ్రెండ్స్‌కు హెల్ప్ చేస్తారు ఆర్థికపరంగా లాభాలు చేకూరుతాయి. జిమ్‌కు వెళ్తారు. భాగస్వామితో సాయంత్రం వేళ సంతోషంగా గడుపుతారు. కానీ వ్యాపారాల విషయాలను గమనించుకుంటూ ఉండండి. మిమ్మల్ని సంతోషంగా ఉంచడానికి మీ భాగస్వామి ఎన్నో ప్రయత్నాలు చేస్తాడు.

తులా రాశి:కష్టపడి పని చేస్తారు. ప్రశంసలు అందుకుంటారు. దెబ్బలు తగిలే ప్రమాదం ఉంది. కాగా జాగ్రత్త వహించండి. ఫ్యామిలీతో గడపాలని అనుకున్న ప్రణాళికలు విఫలం అవుతాయి. జీవిత భాగస్వామి మిమ్మల్ని కావాలనే నొప్పించే అవకాశం ఉంది.

వృశ్చిక రాశి:భార్యాభర్తలిద్దరూ ఒకరిపై ఒకరు ఎనలేని ప్రేమను వ్యక్త పరుచుకుంటారు. కానీ అనవసరపు విషయాల గురించి ఆలోచించి సమయాన్ని వృథా చేసుకుంటారు. పలు ఆర్థిక సమస్యలు తలెత్తుతాయి. కాగా ఈ రాశి వారు అప్పులు చేయకుండా జాగ్రత్త పడటం మేలు. ఇంట్లో ఎవరికీ చెప్పకుండా చిన్న చిన్న పార్టీలకు అటెంట్ అవుతుంటారు. ప్రయాణాల విషయంలో జాగ్రత్తగా ఉండండి.

ధనుస్సు రాశి:నేడు మంచి విజయాలు అందుకుంటారు. కానీ ఆర్థికపరంగా మీ ఆలోచనలు ముందుకు సాగవు. మంచి నవలను కానీ, మ్యాగజైన్ కానీ చదువుతారు. సాయంత్రం వేళ స్నేహితులతో గడపండి. మీ భాగస్వామి నేడు మిమ్మల్ని పొగడటమే పనిగా పెట్టుకుంటాడు. ప్రతి విషయం మీతో షేర్ చేసుకుంటారు. భవిష్యత్తు గురించి ప్రణాళికలు వేసుకుంటారు.

మకర రాశి:డబ్బు పరంగా కలిసి వస్తుంది. భాగస్వామితో హ్యాపీగా గడుపుతారు. బంధువుల మద్దతు లభిస్తుంది. మీపై స్వచ్ఛమైన ప్రేమను చూపిస్తారు. కానీ ఎవరినీ అంతగా నమ్మవద్దు. ముఖ్యమైన విషయాలపై శ్రద్ధ పెట్టడం మంచిది. మీ భాగస్వామితో ఎక్కువగా టైం స్పెండ్ చేస్తారు.

కుంభ రాశి:పిల్లలతో ఎక్కువగా సమయాన్ని గడుపుతారు. ఈ రోజు ఎక్కువగా నడుస్తారు. డబ్బు ఎక్కువగా ఖర్చు పెట్టడం వల్ల మీ భాగస్వామితో రాత్రిపూట గొడవ పడుతారు.

మీన రాశి:శుభవార్తలు వింటారు. పెళ్లి సంబంధాలు వస్తాయి. ఎక్కువగా సాంగ్స్ వింటారు. ఇవాళ మీ నిజమైన స్నేహితులు ఎవరో తెలుసుకుంటారు. ఇంట్లో కార్యక్రమాలు జరుగుతాయి. మీ నిర్ణయాలకు పెద్దలు గౌరవిస్తారు.. ఎక్కువగా ముస్తాబవ్వడానికి ప్రాధాన్యత ఇస్తారు.

# గూగుల్ ఆఫీస్‌లో మళ్లీ నల్లుల బెడద.. ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్




న్యూయార్క్ నగరం లోని గూగుల్ కార్యాలయం లో మరోసారి నల్లుల బెడద తలెత్తింది. దాంతో ఆ కార్యాలయం తాత్కాలికంగా మూతపడింది. ఉద్యోగులందరూ వర్క్ ఫ్రమ్ హోమ్ చేయాలని కంపెనీ మెయిల్ పెట్టింది. నల్లుల బెడదను పరిష్కించే వరకు ఉద్యోగులు ఆఫీసుకు రావద్దని సూచించింది. మాన్ హట్టన్ చెల్సియా క్యాంపస్‌లోని ఆఫీసులో ఇటీవల నల్లుల బెడద పెరిగిపోయిందని, వాటిని నిర్మూలించేందుకు ఆఫీసును తాత్కాలికంగా మూసివేస్తున్నామని గూగుల్ సంస్థ తెలిపింది. ఈ నెల 19న ఆఫీసును మూసివేసి నల్లుల నివారణకు చర్యలు చేపట్టింది. సోమవారం నుంచి ఆయా ఉద్యోగులు తిరిగి కార్యాలయానికి వచ్చేందుకు అనుమతి ఇచ్చింది. ఉద్యోగులలో ఎవరికైనా దురద లాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే తెలియజేయాలని కంపెనీ మెయిల్ చేసింది. పనిచేసే ప్రాంతంలో ఎక్కడైనా నల్లులు కనిపిస్తే తెలుపాలని కోరింది. ఆఫీసులో పెద్ద సంఖ్యలో జంతువుల బొమ్మలు ఉంచడం వల్లే నల్లులు వ్యాపించి ఉండవచ్చని కార్యాలయ వర్గాలు భావిస్తున్నాయి. కాగా 2010లో కూడా ఇదేవిధంగా నల్లుల బెడదతో గూగుల్ కార్యాలయం తాత్కాలికంగా మూతపడింది.

## గాలి కాలుష్యంతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నారా..? గాలిని శుభ్రం చేసే ఈ మొక్కలను ఇంట్లో పెంచుకోండి..!

ప్రపంచం రోజు రోజుకీ అన్ని రంగాల్లోనూ ఎంత వేగంగా అభివృద్ధి చెందుతుందో మరో వైపు



అంతే వేగంగా కాలుష్యం కూడా పెరిగిపోతోంది. ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం అన్ని దేశాలను కాలుష్య సమస్య ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. ముఖ్యంగా గాలి కాలుష్యం రోజు రోజుకీ తీవ్ర రూపం దాలుస్తోంది. దీంతో కాలుష్యభరితమైన గాలిని పీలుస్తున్న ప్రజలు అనేక రకాల వ్యాధులను కొని తెచ్చుకుంటున్నారు. ఒకప్పుడు కేవలం నగరాల్లో మాత్రమే ఉండే కాలుష్యం ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరించింది. దీని వల్ల ప్రజలకు అనేక అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే కాలుష్యం లేని స్వచ్ఛమైన గాలిని పీల్చుకోవడం కష్టంగా మారింది. అయితే గాలి కాలుష్యాన్ని అరికట్టాలంటే అందుకు మొక్కలను పెంచడం ఒక్కటే మార్గం. ఈ క్రమంలోనే కొన్ని రకాల మొక్కలను ఇంట్లో పెంచడం వల్ల గాలి కాలుష్యాన్ని తగ్గించుకోవచ్చు. గాలి శుభ్రంగా మారుతుంది. స్వచ్ఛమైన గాలిని పీల్చవచ్చు. దీంతో ఎలాంటి రోగాలు రాకుండా అడ్డుకోవచ్చు.

### బోస్టన్ ఫెర్న్, స్పైడర్ ప్లాంట్..

బోస్టన్ ఫెర్న్ అనేక మొక్కను ఇంట్లో పెంచుకోవచ్చు. ఇది గాలిలో ఉండే ఫార్మాల్డిహైడ్ వంటి కాలుష్య కారకాలను తొలగించి గాలిని శుభ్రం చేస్తుంది. అలాగే గాలిలో ఉండే బెంజీన్, జైలీన్ వంటి సమ్మేళనాలను సైతం నిర్మూలిస్తుంది. ఈ మొక్కను ఇంట్లో పెంచుకోవడం చాలా సులభం. దీనికి వారంలో ఒకసారి నీటిని పోస్తే చాలు, చాలా సులభంగా పెరుగుతుంది. అలాగే స్పైడర్ ప్లాంట్ అనే మొక్కను ఇంట్లో పెంచుకుంటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. ఈ మొక్క గాలిలో ఉండే కాలుష్య కారకాలను తొలగించి గాలిని శుభ్రంగా మారుస్తుంది. ఈ మొక్కలను చాలా సులభంగా ఇంట్లో పెంచుకోవచ్చు. వీటి సంరక్షణ కూడా చాలా సులభమే. కిటికీల వద్ద లేదా ఎండ తగిలేలా ఈ మొక్కలను పెంచాల్సి ఉంటుంది. దీంతో ఇవి సులభంగా పెరుగుతాయి.

### వీపింగ్ ఫిగ్, పీస్ లిల్లీ..

వీపింగ్ ఫిగ్ అనే మొక్కను ఇంట్లో పెంచుకుంటున్నా ఉపయోగం ఉంటుంది. ఈ మొక్కలను చక్కగా సంరక్షిస్తే 2 అడుగుల నుంచి 10 అడుగుల ఎత్తు వరకు పెరుగుతాయి. వీటిని కూడా చాలా సులభంగా పెంచవచ్చు. పెద్దగా సమయం కేటాయించాల్సిన పని కూడా ఉండదు. ఇంట్లో లేదా ఇంటి బయట ఈ మొక్కలను పెంచవచ్చు. అయితే సూర్యరశ్మి తగిలేలా ఈ మొక్కలను పెంచాల్సి ఉంటుంది. ఒకసారి ఈ మొక్కకు నీటిని పోస్తే పూర్తిగా తడి ఆరిపోయే వరకు నీటిని పోయాల్సిన పని ఉండదు. అందువల్ల చాలా సులభంగా ఈ మొక్కలు పెరుగుతాయి. ఈ మొక్కలను ఇంట్లో పెంచుకుంటే గాలి శుభ్రంగా మారుతుంది. స్వచ్ఛమైన గాలిని పీల్చవచ్చు. అదేవిధంగా గాలిని శుభ్రం చేయడంలో పీస్ లిల్లీ అనే మొక్క కూడా మేలు చేస్తుంది. ఇది కేవలం గాలిని శుభ్రం చేయడం మాత్రమే కాదు, అందమైన పూలను కూడా పూస్తుంది. ఇవి సువాసనను వెదజల్లుతాయి. గాలిలో ఉండే కాలుష్య కారకాలు, ఆర్గానిక్ సమ్మేళనాలను ఈ మొక్కలు తొలగిస్తాయి. ఈ మొక్కలను చాలా సులభంగా పెంచవచ్చు.

### ఇంగ్లిష్ ఐవీ..

ఇంగ్లిష్ ఐవీ అనే మొక్క కూడా గాలిలో ఉండే కాలుష్య కారకాలను తొలగించి గాలిని శుభ్రంగా మారుస్తుంది. దీన్ని అలంకరణ కోసం కూడా పెంచుకోవచ్చు. కానీ సూర్యరశ్మి తగిలేలా ఈ మొక్కను పెంచాల్సి ఉంటుంది. నీళ్లను తరచూ పోయాల్సిన పని ఉండదు. ఎప్పుడో ఒకసారి నీళ్లను పోసినా చాలు, చాలా సులభంగా ఈ మొక్క పెరుగుతుంది. ఇలా ఆయా రకాల మొక్కలు గాలిని శుభ్రం చేయడంలో ఎంతగానో సహాయం చేస్తాయి. గాలి కాలుష్యాన్ని తొలగిస్తాయి. మనకు స్వచ్ఛమైన గాలిని అందిస్తాయి. శ్వాసకోశ సమస్యలు రాకుండా రక్షిస్తాయి. అయితే కొన్ని రకాల మొక్కలు అలర్జీని కలిగించే స్వభావాన్ని కలిగి ఉంటాయి. కనుక అలర్జీలు ఉన్నవారు లేదా పిల్లలు ఉన్నవారు.

# ఉపన్యాస తోరణం సమాజ దర్పణం




దేవులపల్లి రామానుజరావు ఓ విలక్షణ సాహితీ స్రష్ట. అనేక ఉన్నత పదవులను అలంకరించినా భేషజాలు లేని నిరాడంబర వ్యక్తిత్వం. సారస్వత పరిషత్తును శ్వాసగా చేసుకొని జీవించిన సారస్వత మూర్తి. రామానుజరావు అనేక పుస్తకాలు రాశారు. వాటిలో 'పచ్చ తోరణం', 'నవనీతము', 'నా సాహిత్యోపన్యాసాలు', 'ఉపన్యాస తోరణం' పేరెన్నిక గన్నవి. బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన రామానుజరావు మంచి వక్త గూడా. 1979, 80, 81 సంవత్సరాలలో కొన్ని సాహిత్య సభల్లోనూ, ఆకాశవాణిలోనూ వివిధ సంస్థల తరఫున బొంబాయి, నెల్లూరు, విశాఖపట్టణం, కరీంనగర్, హైదరాబాద్ మున్నగు పట్టణాలలో వారు చేసిన ప్రసంగాల సమాహారమే 'ఉపన్యాస తోరణం' అనే పుస్తకం. ఈ పుస్తకంలో 'భారత స్వాతంత్ర్యానికి పూర్వం తెలుగులో పత్రికా రచన, 'స్వర్గీయ చలం', 'నేను గుర్తించిన తిక్కన', 'నేను దర్శించిన పోతన', 'తెలుగులో తొలి సమాజ కవులు', 'అఖిల భారత తెలుగు రచయితల (ఏడవ) మహాసభలు', 'తెలుగులో వెలువడిన స్వీయ చరిత్రలు', 'ఆంధ్రప్రదేశ్‌లో స్వాతంత్ర్యోద్యమము-కొన్ని జ్ఞాపకాలు' అనే ప్రసంగ పాఠాలు పొందుపరచబడి ఉన్నాయి. తెలుగు ప్రజల సామాజిక, సాంస్కృతిక, రాజకీయ జీవితాన్ని ప్రభావితం చేసిన తెలుగు పత్రికలకు, పత్రికా రచనకు వందేండ్ల పైబడిన చరిత్ర ఉంది. సమాజ, దేశ పురోగతిలో అవి నిర్వహించిన పాత్ర అనిర్వచనీయం. స్వాతంత్ర్యానికి పూర్వం తెలుగులో పత్రికా రచన గూర్చి బొంబాయిలో స్వర్గీయ దేశోద్ధారక, కళాప్రపూర్ణ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు స్మారక సభలో 'తెలుగు పత్రికా రచన- దాని వికాసము' అనే అంశంపై మాట్లాడుతూ, తెలుగుదేశాన్ని మేలుకొల్పిన మహనీయులలో వీరేశలింగం ప్రక్కన నిలిచే వ్యక్తి నాగేశ్వరరావు అంటారు రామానుజరావు. సంపాదించినదంతా ప్రజోపయోగ కార్యక్రమాలకు వెచ్చించి, గాంధీ చేత 'విశ్వదాత' అని పేరొందినవాడు. తెలుగు భాషా సంస్కృతులకు ఆ రోజులలో వెన్నెముకగా ఉండి, భాషా సేవ చేసిన మహనీయుడు. అయితే, దేశంలోని అన్ని భాషల్లో వలె తెలుగులో కూడా పత్రికలను స్థాపించి నిర్వహించిన ఘనత క్రైస్తవ మిషనరీలదేనంటారు రామానుజరావు. అందుకేనేమో తెలుగులో అచ్చయిన మొట్టమొదటి పుస్తకం 'బైబిల్'. అయితే పత్రికల ద్వారా ఉత్తేజితులై ప్రజలలో జాతీయ భావాలు, స్వాతంత్ర్య కాంక్షలూ వ్యాప్తి చెందుతాయన్న భయంతో వలస ప్రభుత్వం పత్రికలను నిరుత్సాహపరిచి నీరుగార్చిందంటారు రామానుజరావు. 1902లో క్రిష్ణా డిస్ట్రిక్ట్ అసోసియేషన్ పక్షాన మచిలీపట్నంలో ప్రారంభమైన 'కృష్ణా' పత్రికతో తెలుగు పత్రికారంగంలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన నూతన అధ్యాయం ప్రారంభమైంది. దాసు నారాయణరావు అనే మిత్రునితో కలిసి న్యాయవాది అయిన దేశభక్త కొండా వెంకటప్పయ్య ఈ పత్రిక సంపాదకులు. ఈ పత్రిక వందేమాతరం ఉద్యమాన్ని బలపర్చడమే కాకుండా, రైతుల హక్కుల కోసం పోరాడటం, ప్రభుత్వ అవినీతిని ఎండగట్టడం వంటి చర్యలతో ప్రజాభిమానం చూరగొన్నది. తదనంతరం గొప్ప విద్వాంసుడు, సాహిత్య విమర్శకుడు కళోపాసకుడు అయిన ముట్నూరు కృష్ణారావు సంపాదకత్వంలో ఈ పత్రిక వెలువరించిన స్వాతంత్ర్య భావాలు ప్రజలను ఉత్తేజపరిచినవంటారు. ఎందరో దేశ నాయకులను సృజిస్తూ వెలువడిన ఈ పత్రిక అనతికాలంలోనే యువకులకు, రచయితలకు, కళోపాసకులకు నూతనోత్సాహాన్నిచ్చింది. ఇకపోతే, నిజాం నిరంకుశ పదఘట్టనల కింద నలిగిపోతున్న తెలంగాణ ప్రాంతంలో 1920లో రెండు పత్రికలు వెలువడ్డాయి. ఒకటి వరంగల్ జిల్లా ఇనుగుర్తి గ్రామం నుంచి వెలువడిన 'తెనుగు' పత్రిక, రెండవది నల్లగొండ నుంచి వెలువడిన 'నీలగిరి' పత్రిక. 'తెనుగు' పత్రిక సంపాదకులు ఒద్దిరాజు సీతారామ చంద్రరావు, ఒద్దిరాజు రాఘవ రంగారావు సోదరులు. వీరిద్దరూ తమ బహుముఖ ప్రతిభతో, సంస్కృతాంధ్ర భాషలలోనే గాక, ఉర్దూ, ఇంగ్లీష్, పార్సీ భాషలలో ఆరితేరి ఇంకా ఆయుర్వేద, యునాని వైద్యంలోనూ, సాంకేతిక పరిజ్ఞానంలోనూ తమ ప్రావీణ్యం కనబరిచిన ప్రజ్ఞావంతులం. ఎన్నో ఒడిదుడుకులనెదుర్కొని, జాతీయ భావాలతో, సాహిత్యాభిలాషతో, స్వతంత్ర కాంక్షతో, దేశభక్తితో వీరు వెలువరించిన 'తెనుగు' పత్రికకు ప్రజల్లో మంచి ఆదరణ లభించిందంటారు. 'నీలగిరి' పత్రికకు షబ్నవీస్ నరసింహారావు సంపాదకులు. తెలంగాణను జాగృతం చేయడానికి వెలువడిన మొట్టమొదటి పత్రికలు ఈ రెండు కాగా, తదుపరి హైదరాబాద్ నుంచి సురవరం ప్రతాపరెడ్డి సంపాదకత్వంలో వెలువడిన 'గోలకొండ' పత్రిక విశేష ప్రాధాన్యాన్ని సంతరించుకున్నది. ఆ తర్వాత తెలంగాణలో సుజాత, దీనబంధు, దక్కన్ కేసరి, తెలుగు తల్లి, విభూతి, దివ్యవాణి, తరుణ వంటి అనేక పత్రికలు వెలువడ్డాయని చెప్తూ, 'తెలుగుతల్లి' పత్రికకు రాచమళ్ళ సరస్వతీదేవి అనే విదుషీమణి, దేశభక్తురాలు సంపాదకులుగా పనిచేశారని చెప్పినప్పుడు అప్పటి సామాజిక స్థితిలో స్త్రీలు కూడా ఈ పవిత్ర యజ్ఞంలో పాలు పంచుకున్నారని తెలిసి మనసు గర్వంతో ఉప్పొంగుతుంది. ఇంకా 'భాగ్యనగర్' అనే వారపత్రిక, 'తెలంగాణ', 'మీజాన్' అనే దినపత్రికలు మాత్రమే గాక, 'శోభ' అనే సాహిత్య మాసపత్రిక తెలంగాణ ప్రాంత విద్య, వైజ్ఞానిక భాషా వికాసానికి తమ వంతు పాత్ర పోషించాయని రామానుజరావు మాటల ద్వారా తెలుస్తున్నది. చలం మరణించిన సందర్భంలో ఆకాశవాణి హైదరాబాద్ నుంచి చేసిన ప్రసంగంలో, చలం గురించి రామానుజరావు మాట్లాడిన మాటలు చలాన్ని ఓ గొప్ప సాహితీవేత్తగా చూపడమే కాక చలం ఆదర్శ, విప్లవ, ఆలోచనా పంథాను సమర్థించడం ఇక్కడ గమనార్హం. ముఖ్యంగా, స్త్రీ పక్షపాతి అయిన చలం 'మానవ సమాజంలో స్త్రీలు భాగమే అంటూ, స్త్రీకి మనసుందిబీ స్త్రీకి మేధ ఉందిబీ స్త్రీకి కోరికలున్నాయి, వాటిని పురుష సమాజం గుర్తించాల్సిన అవసరం ఉంద'ం టూ తన రచనల ద్వారా సమాజాన్ని మేల్కొల్పిన చలంను గూర్చి సానుకూల దృక్పథంతో మాట్లాడిన రామానుజరావు మానవీయ కోణం ఈ ప్రసంగంలో సుస్పష్టం. అందుకే చలం సాహిత్యంలో రస సృష్టితో పాటు తాత్వికమైన హేతువాద దృష్టి గోచరిస్తుందని చలం సాహిత్య స్వరూపాన్ని పేర్కొన్న విమర్శకులతో ఏకీభవిస్తారు రామానుజరావు. నెల్లూరులో తిక్కన తిరునాళ్లలో పాల్గొన్నప్పుడు 'నేను గుర్తించిన తిక్కన' అన్న అంశంపై ప్రసంగిస్తూ తిక్కన తమ స్వస్థలం వరంగల్‌కు వచ్చిన సందర్భాన్ని స్మరించుకుంటూ చాలా సంవత్సరాల క్రితం తాను కవిత్వం రాసే రోజుల్లో రాసుకున్న మాటలను..

**'తిక్కనా మాత్యుండు తెలుగు దేశపు రాజు**
**కలసి మాటాడిన కొలువిదేమో'**
**'అల్లుని స్వేచ్ఛకై నెల్లూరి నెరజాణ**
**పఠియించెనిచటనే భారతంబు'**

అని ఈ సందర్భంగా ఆత్మీయంగా గుర్తుచేసుకుంటారు రామానుజరావు. నెల్లూరు ప్రాంతాన్ని పరిపాలించిన మనుమసిద్ధికి ముఖ్యమంత్రిగా ఉన్న తిక్కన సోమయాజి ఆయనకు అంతరంగికుడు, ఆప్తుడు కూడా. తిక్కన తన 'నిర్వచనోత్తర రామాయణం'ను మనుమసిద్ధికి అంకితమిచ్చాడు. అప్పటికే కాకతీయ రాజులు దాదాపుగా తెలుగు దేశాన్నంతా తమ అధీనంలోకి తీసుకున్నారు. ముఖ్యంగా, కాకతీయ ప్రభువు గణపతి దేవుని పరిపాలన తెలుగు వారిలో జాతీయాభిమానాన్ని పాదుకొల్పింది. ఆయన రాజధాని 'ఏకశిలా నగరం'గా ప్రసిద్ధి పొందింది. ఈ పరిస్థితులలో తిక్కన బయ్యనలు దండయాత్ర గావించి తిరిగి మనుమసిద్ధికి పట్టంగట్టారు. మనుమసిద్ధి రాజ్యాన్ని తిరిగి అతనికి ఇప్పించడానికి సహాయం అర్థిస్తూ తిక్కన సోమయాజి గణపతిదేవుని వద్దకు ఓరుగల్లు వచ్చాడట. ఓరుగల్లులో ఆయనకు బ్రహ్మాండమైన స్వాగతం లభించినట్టు 'సిద్ధేశ్వర చరిత్ర' ద్వారా తెలుస్తుంది. తన జ్ఞాన సంపదతో, వాగ్ధాటితో ఓరుగల్లులో బౌద్ధ పండితులతో చర్చలు గావించి వారిని ఓడించి గణపతి దేవుని ప్రశంసలు పొంది ఆయన సహాయంతో తిరిగి నెల్లూరుకు వచ్చి మనుమసిద్ధిని పట్టాభిషిక్తుని గావిస్తాడట తిక్కన సోమయాజి. ఇదిలా ఉంటే, వేంగీ దేశమును పాలించిన రాజ రాజనరేంద్రుని ఆస్థాన కవి నన్నయ, రాజు ప్రేరణ చేత భారత రచన ప్రారంభించాడు. అయితే సుమారు రెండున్నర పర్వాలు రాసి ఆయన మరణించాడు. తర్వాత ఈ భారతాన్ని రచించడానికి ఎవ్వరూ ముందుకురాలేదు. ఈ బాధ్యతను తిక్కనా మాత్యుడు చేపట్టి విజయవంతంగా పూర్తిచేసి సారస్వత ప్రపంచంలో కవిరాజుగా నిలిచాడని రామానుజరావు వివరిస్తారు. ఇంతటి మహత్తర కార్యాన్ని నిర్వహించిన తిక్కన తనను గూర్చి ఎంత వినయపూర్వకంగా చెప్పుకున్నప్పటికీ ఆనాటి సమాజంలో ఆయనకు లభించిన గౌరవం అపూర్వం అని అభిప్రాయపడుతారు ఉపన్యాసకులు.

(ఇంకా ఉంది..)

# అతడు ఉరిని జయించాడు




తెలంగాణ పోరాటాల గడ్డ. నాడు నిజాం పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటం, ఆ తర్వాత భూస్వాములపై జరిగిన శ్రామిక, రైతు పోరాటాలు చరిత్రలో నిలిచాయి. స్వతంత్ర భారతంలో ప్రత్యేక తెలంగాణ ఉద్యమం అందరూ చూశారు. ఈ పోరాటాల సమయంలో తెలుగు సాహిత్యం, ముఖ్యంగా తెలంగాణ సాహిత్యం తన ప్రత్యేక పాత్రను పోషించింది. దీన్ని ఎవరూ తిరస్కరించలేరు. స్వరాష్ట్ర సాధనకు కేసీఆర్ చేసిన పోరా టం ఎవరూ మరిచిపోలేరు. ఈ పోరాటాలన్నింటికీ సాహిత్యమే నేపథ్యంలా నిలిచింది. అలాంటి తెలంగాణ గడ్డ మీద ఓ దళిత బహుజనుడి పోరాట గాథ ముందుగా హిందీలో 'ఫాన్సీ' (ఒక బహుజనుడి ఆత్మకథ-1918)గా వచ్చింది. తర్వాత డాక్టర్ కారం శంకర్ చేసిన తెలుగు అనువాదం 'ఉరికంబం నీడలో' కొద్దిరోజుల కిందట ఆవిష్కరించబడింది. ఈ పుస్తకం చాకలి కులానికి చెందిన కె.రాజన్న ఆత్మకథ. ఆదిలాబాద్ జిల్లాలోని ఒక కుగ్రామంలో భూస్వాములు దమనకాండ సాగించడం, మహిళలపై అత్యాచారాలు ఆయన జీవితానికి నేపథ్యంగా ఉన్నాయి. దౌర్జన్యాన్ని సహించలేని రాజన్న తప్పనిసరి పరిస్థితుల్లో కత్తి పట్టాల్సి వచ్చింది. ఆత్మరక్షణ ప్రయత్నంలో ఒక ప్రాణం బలైంది. తర్వాత కోర్టులు, ఉరికంబాలు, యావజ్జీవితాలూ, క్షమాభిక్షతో విడుదల కావడాలూ ఇదీ క్రమానుగతమైన ఘటనల పరంపర. రాజన్న జీవితం నిప్పుల కొలిమిలో కాకలు దీరింది. చాకిరేవుకు వెళ్తున్న సమయంలో తన భార్యతో భూస్వామి అసభ్యంగా ప్రవర్తిస్తాడు. విషయం తెలుసుకున్న రాజన్న దొరను నిలదీస్తాడు. ఇది దొరకు కోపం తెప్పిస్తుంది. రాజన్నపై దాడి చేయాలని నిర్ణయించుకుంటాడు. దొర రాజన్నపై దాడి చేస్తాడు. కానీ, ఆ దాడిలో రాజన్నకు బదులు దొర చనిపోతాడు. ఊరి ప్రజలంతా మొదట రాజన్న చనిపోయాడనుకుంటారు. అంతేకాదు, మొదట ఆ శవంపై పడి రాజన్న భార్య ఏడుస్తుంది కూడా. దీపం వెలుతురులో చూస్తే చచ్చిపడి ఉన్నది దొర అని తెలుస్తుంది. ఆ తర్వాత పోలీసులు, న్యాయస్థానాలూ, జైళ్లూ రాజన్నను చుట్టుముట్టాయి. 'ఇతడు ఒక ప్రమాదకరమైన వ్యక్తి. ఇతడు జీవించి ఉండటం ఈ సమాజానికి సురక్షితం కాదు. అందువల్ల ఇండియన్ పీనల్ కోడ్ సెక్షన్ 302 ప్రకారం ఇతడిని చనిపోయేంతవరకు ఉరితీయాలి' (పేజీ 31) అని జడ్జి తీర్పు చెప్పాడు. ముషీరాబాద్ జైల్లో ఉన్నప్పుడు రాజన్న తండ్రి కొడుకుని ఉరి తీశారనుకొని గుండు గీసుకొని పిండ ప్రదానం చేశాడు. ఉరి తీయటానికి ముందే పెళ్లి చేసుకుంటానని భార్య అంటే రాజన్న ఒప్పుకొన్నాడు. దాంతో ఆమె వేరే పెళ్లి చేసుకుంది. రాజన్న ఉరిశిక్షను హైకోర్టు యావజ్జీవ కారాగార శిక్షగా మార్చింది. ముషీరాబాద్ నుంచి రాజన్న చంచల్‌గూడ జైలుకు మారాడు. అక్కడే చదువు మీద ధ్యాస పెట్టాడు. అంతకుముందు 6వ తరగతి వరకు చదువుకున్న రాజన్న జైల్లో విద్యాభ్యాసం కొనసాగించాడు. 1990లో ఎన్టీఆర్ ప్రభుత్వం రాజన్నకు క్షమాభిక్ష ప్రసాదించింది. విడుదలైన తర్వాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ చేసి ఓ ప్రముఖ హిందీ పత్రికలో చేరాడు. మళ్లీ పెండ్లి చేసుకున్నాడు. పిల్లలను చదివించాడు. పెంచి పెద్ద చేశాడు. ఇప్పటికీ రచనా వ్యాసంగం కొనసాగిస్తూనే ఉన్నాడు. ఇదీ క్లుప్తంగా రాజన్న జీవితం. దీన్ని తనకు బాగా అలవాటైన హిందీలో 'ఫాన్సీ' పేరుతో రాశాడు. రాజన్న జీవితం ఆద్యంతం స్ఫూర్తిమంతమైన పోరాటాల మయం. 144 పేజీల పుస్తకంలో 16 ఫొటోలున్నాయి. దీన్ని ఎమెస్కో వారు ప్రచురించారు. ఎమెస్కో సంపాదకులు డాక్టర్ కె.చంద్రశేఖర్ రెడ్డి, నిఖిలేశ్వర్, అల్లం రాజయ్య, యాటకర్ల మల్లేశ్, అనువాదకులు కారం శంకర్ ముందుమాటలు, పుస్తక రచయిత సందేశాలు అందరినీ ఆలోచింపజేస్తాయి. ఒక్క మాటల్లో చెప్పాలంటే ప్రతి ఒక్కరూ చదవాలసిన పుస్తకం.

# మీ చర్మ సౌందర్యానికి అద్భుతంగా పనిచేసే నెయ్యి.. ఎలా ఉపయోగించాలంటే..?



నెయ్యిని మనం తరచూ వంటల్లో ఉపయోగిస్తూనే ఉంటాం. దీన్ని నేరుగా తింటారు లేదా వంటల్లో వేస్తారు. నెయ్యిని కలిపి అన్నంతోపాటు తింటే ఎంతో రుచిగా ఉంటుంది. ఉత్తరాది వారు నెయ్యిని చపాతీలపై రాసి కూడా తింటారు. నెయ్యితో చాలా మంది ఎక్కువగా తీపి వంటకాలను చేస్తుంటారు. అవి ఎంతో రుచిగా ఉంటాయి. అయితే ఆయుర్వేద ప్రకారం నెయ్యి మనకు అనేక లాభాలను అందిస్తుంది. దీన్ని రోజూ తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. నెయ్యిలో అనేక పోషకాలు ఉంటాయి. ఇవి వ్యాధులు రాకుండా చూస్తాయి. శరీరాన్ని సంరక్షిస్తాయి. అయితే ఆరోగ్యపరంగానే కాక సౌందర్య పరంగా కూడా నెయ్యి మనకు అనేక లాభాలను అందిస్తుంది. నెయ్యిని పలు విధాలుగా ఉపయోగించడం వల్ల చర్మం సురక్షితంగా ఉంటుంది. కాంతివంతంగా మారి మెరుస్తుంది.

### నల్లని వలయాలకు..

కళ్ల కింద ఏర్పడే నల్లని వలయాలను తొలగించేందుకు గాను నెయ్యి అద్భుతంగా పనిచేస్తుంది. ఇందుకు ఏం చేయాలంటే కొద్దిగా నెయ్యిని తీసుకుని రాత్రి పూట నిద్రించే ముందు నల్లని వలయాలపై నెమ్మదిగా రాయాలి. మరుసటి రోజు ఉదయం కడిగేయాలి. అయితే రాత్రి పూట వద్దనుకునేవారు ఉదయం కూడా రాయవచ్చు. రాసిన తరువాత 2 నుంచి 3 గంటలపాటు వేచి ఉండాలి. తరువాత కడిగేయాలి. ఇలా చేస్తుంటే డార్క్ సర్కిల్స్ తొలగిపోతాయి. ముఖం కాంతివంతంగా కనిపిస్తుంది. చలికాలంలో పెదవులు సహజంగానే పగులుతుంటాయి. అయితే కొందరికి ఈ సమస్య ఎల్లప్పుడూ ఉంటుంది. అలాంటి వారు రాత్రి పూట పెదవులకు కొద్దిగా నెయ్యి రాస్తే మేలు జరుగుతుంది. రాత్రి పూట పెదవులకు నెయ్యి రాసి మరుసటి రోజు ఉదయం కడిగేయాలి. ఇలా చేస్తుండడం వల్ల పెదవులు పగలడం తగ్గుతుంది. పెదవులు మృదువుగా మారి కాంతివంతంగా కనిపిస్తాయి. పెదవులు ఆరోగ్యంగా ఉంటాయి.

### శరీరానికి రాస్తే..

స్నానం చేయడానికి ముందు కొద్దిగా నెయ్యిని శరీరానికి లేదా ముఖానికి రాయాలి. కాసేపు అయ్యాక స్నానం చేయాలి. ఇలా చేస్తుంటే చర్మం తేమగా మారి మృదువుగా ఉంటుంది. కాంతివంతంగా మారి మెరుస్తుంది. పొడిబారిన చర్మం ఉన్నవారికి ఈ చిట్కా ఎంతగానో ఉపయోగపడుతుంది. అలాగే కొద్దిగా నెయ్యి తీసుకుని అందులో కాస్త శనగపిండి, పాలు వేసి కలిపి పేస్ట్‌లా చేయాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి రాయాలి. కాసేపు అయ్యాక కడిగేయాలి. ఇలా చేస్తుండడం వల్ల ముఖంలో కళ పెరుగుతుంది. కాంతివంతంగా మారుతుంది. ముఖంపై ఉండే మొటిమలు, మచ్చలు, ముడతలు తొలగిపోతాయి. వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. యవ్వనంగా కనిపిస్తారు.

### ముఖ సౌందర్యానికి..

గాయాలు, పుండ్లను తగ్గించేందుకు కూడా నెయ్యి అద్భుతంగా పనిచేస్తుంది. రాత్రి పూట గాయాలు, పుండ్లపై కాస్త నెయ్యి రాసి మరుసటి రోజు ఉదయం కడిగేయాలి. ఇలా చేస్తుంటే అవి త్వరగా మానుతాయి. ఇన్‌ఫెక్షన్ అవకుండా ఉంటాయి. అలాగే నెయ్యిని, తేనెను కలిపి మిశ్రమంగా చేసి ముఖానికి రాయాలి. 20 నిమిషాలు అయ్యాక కడిగేయాలి. తరచూ ఇలా చేస్తుంటే ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు, మొటిమలు తగ్గిపోతాయి. ముఖం కాంతివంతంగా మారుతుంది. యవ్వనంగా కనిపిస్తారు. ఇలా నెయ్యిని ఉపయోగించడం వల్ల చర్మ సౌందర్యాన్ని పెంచుకోవచ్చు. చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.



# 30 ప్లస్ తమన్నాతో షష్ఠిపూర్తి హీరో వేషాలేమిటో

ఇప్పుడు దబాంగ్ టూర్ లో సల్మాన్ ఖాన్ తో కలిసి వేదికపై డ్యాన్సులు వేస్తున్న తమన్నా వీడియో ఒకటి ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారింది.



కథానాయికలు తమకంటే వయసులో చాలా పెద్ద హీరోలతో రొమాన్స్ చేయడం చూస్తున్నదే. స్టార్ల మధ్య వయసు వ్యత్సాసం అన్నివేళలా చర్చనీయాంశంగా మారింది. వయసు మీరిన వృద్ధులతో చాలా చిన్న వయసు నటీమణులతో జత కడుతున్నారు. దీని కారణంగా మహిళలను కేవలం కోరికలు తీర్చుకునే వస్తువులుగా మారుస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎన్టీఆర్, ఏఎన్నార్ వంటి దిగ్గజాల నుంచి సల్మాన్ , అక్షయ్ కుమార్ వరకూ తమకంటే చిన్న వయసులో ఉన్న హీరోయిన్లతో నటించారు. ఇక మిల్కీ వైట్ బ్యూటీ తమన్నా భాటియా 33 వయసులో 72 ఏళ్ల రజనీకాంత్ సరసన నటించారు. దాదాపు తనకంటే డబుల్ వయసుకు మించి ఉన్న హీరో సరసన తమన్నా నటించింది. జైలర్ లో రజనీతో కనిపించింది. సుడిగాలి సుధీర్ డైరెక్టర్‌పై హీరోయిన్ ఘాటు కామెంట్స్! ఇప్పుడు దబాంగ్ టూర్ లో సల్మాన్ ఖాన్ తో కలిసి వేదికపై డ్యాన్సులు వేస్తున్న తమన్నా వీడియో ఒకటి ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారింది. ఈ వీడియో చూశాక ఇద్దరి మధ్యా వయసు అంతరం గురించి చాలా గుసగుసలు మొదలయ్యాయి. సల్మాన్ భాయ్ వయసు 60.. తమన్నా వయసు 34. ఇంచుమించు సగం వయసు తేడా ఉంది. దబాంగ్ టూర్ లో తనకంటే వయసులో చాలా చిన్నవాళ్లు అయిన కథానాయికలతో సల్మాన్ భాయ్ స్టెప్పులేస్తున్నాడు. ఇది చూసి షష్ఠి పూర్తిలో ఈ వేషాలేమిటో! అంటూ సల్మాన్ భాయ్ ని నిలదీస్తున్నారు. సల్మాన్ వయసు అయిపోయింది.. అతడి డ్యాన్సుల్లో గ్రేస్ కనిపించడం లేదని కూడా కొందరు విమర్శిస్తున్నారు. రాజా సాబ్ జాతర నెక్స్ట్ లెవెల్ లో ఉంటుందట! అయితే సల్మాన్ ఖాన్ 60వయసులో ఇప్పటికీ నటుడిగా బిజీగా ఉన్నాడు. మరోవైపు వ్యక్తిగతంగా అతడు ఇంకా బ్యాచిలర్ గానే ఉన్నాడు. తన సహచరుడు అమీర్ ఖాన్ షష్ఠిపూర్తి వయసులో తనకు తోడు కావాలంటూ మూడో భార్యను తెచ్చుకున్నాడు. అతడితో పోలిస్తే సల్మాన్ భాయ్ ఇలాంటి తప్పు చేయడం లేదు. పెళ్లెప్పుడు? అని ప్రశ్నిస్తే, ఈ వయసులో నాకు పెళ్లేమిటి? అంటూ సల్మాన్ నిజాయితీగా దాట వేస్తున్నాడు. అయితే సల్మాన్ ఖాన్ యుక్త వయసులో ఎప్పుడు పెళ్లాడాలనుకున్నా తన ప్రేయసితో ఏదో ఒక సమస్యను ఎదుర్కొన్నాడు. తాంబూలం వరకూ వెళ్లినా రెండు సంబంధాలు ఆగిపోయిన విషయం తెలిసినదే.

# రాజా సాబ్ జాతర నెక్స్ట్ లెవెల్ లో ఉంటుందట!

కానీ రాజా సాబ్ టీమ్ మాత్రం ఇప్పటివరకు సినిమా నుంచి ఎలాంటి అప్డేట్స్ ను రిలీజ్ చేయడం లేదు.



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో వస్తోన్న సినిమా ది రాజా సాబ్. వాస్తవానికి ఈ సినిమా ఎప్పుడో రిలీజవాల్సింది కానీ కొన్ని కారణాల వల్ల ఆలస్యమవుతూ వచ్చింది. మొత్తానికి వచ్చే ఏడాది జనవరి 9న సంక్రాంతి కానుకగా రిలీజ్ కానుంది. సంక్రాంతికి పలు సినిమాలు రిలీజ్ కానుండగా ఆ సినిమాలన్నీ ఆల్రెడీ ప్రమోషన్స్ ను మొదలుపెట్టాయి. రాజా సాబ్ లో 5 సాంగ్స్ కానీ రాజా సాబ్ టీమ్ మాత్రం ఇప్పటివరకు సినిమా నుంచి ఎలాంటి అప్డేట్స్ ను రిలీజ్ చేయడం లేదు. ఎప్పటికప్పుడు ఫస్ట్ సింగిల్ ఇదిగో అదుగో అంటున్నారు తప్పించి పాటలను మాత్రం వదలడం లేదు. సాంగ్స్ రెడీ అంటున్నారు కానీ ఎందుకో మేకర్స్ వాటిని రిలీజ్ చేయడంలో తాత్సారం చేస్తున్నారు. రాజా సాబ్ సినిమాలో మొత్తం ఐదు సాంగ్స్ ఉండగా, వాటిలో రెండు సాంగ్స్ ను లిరికల్ వీడియోలతో సహా రెడీ చేశారట. సుడిగాలి సుధీర్ డైరెక్టర్‌పై హీరోయిన్ ఘాటు కామెంట్స్! నెలాఖరు లోపు ఫస్ట్ సింగిల్ ఈ రెండింటిలో అన్ని వర్గాల ఆడియన్స్ ను ఏ సాంగ్ అయితే ఎక్కువగా ఎట్రాక్ట్ చేస్తుందని భావిస్తారో దాన్ని ముందుగా రిలీజ్ చేయాలని, ఈ నెలాఖరు లోపే ఫస్ట్ సింగిల్ ను రిలీజ్ చేయాలని మేకర్స్ అనుకుంటున్నారని కొందరంటుంటే సినిమా ఆల్బమ్ మొత్తాన్ని రెడీ చేసి, ఒకేసారి జ్యూక్ బాక్స్ ను రిలీజ్ చేయాలని చూస్తున్నరని మరికొందరు అంటున్నారు. ఇదిలా ఉంటే ఈ సినిమాలోని ఓ సాంగ్ గురించి ఇప్పుడందరూ తెగ మాట్లాడుకుంటున్నారు. తమన్ సంగీతంలో వస్తున్న రాజా సాబ్ లో ఓ జాతర సాంగ్ ఉందని, ఆ సాంగ్ వెండితెరపై నెక్స్ట్ లెవెల్ లో ఉంటుందని, రీసెంట్ టైమ్స్ లో ఈ రేంజ్ జాతర సాంగ్ రాలేదని మేకర్స్ చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నారని, స్క్రీన్ పై జాతర సాంగ్ అదిరిపోయే రేంజ్ లో ఉందని అంటున్నారు. రాజా సాబ్ సాంగ్స్ విషయంలో మేకర్స్ ఊరిస్తున్నారు తప్పించి వాటిని మాత్రం వదలకపోవడం ఫ్యాన్స్ ను నిరాశకు గురిచేస్తోంది.

# సుడిగాలి సుధీర్ డైరెక్టర్‌పై హీరోయిన్ ఘాటు కామెంట్స్!

జబర్దస్ట్ ప్రోగ్రామ్‌తో పాపులారిటీని సొంతం చేసుకున్న సుధీర్ సాఫ్ట్‌వేర్ సుధీర్ సినిమాతో హీరోగా మారాడు.

కొన్ని ప్రాజెక్ట్‌లు అనుకున్న విధంగా ముందుకు సాగవు. దానికి కారణం డైరెక్టర్‌కు, హీరోకు లేదా దర్శకుడికి, నిర్మాతకు మధ్య క్రియేటివ్ డిఫరెన్సెస్ రావడం వంటి కారణాలతో ఆగిపోతుంటాయి. కొన్ని సినిమాలు అవన్నింటినీ దాటుకుని బయటికి వస్తే మరికొన్ని అక్కడితో ఆగిపోతుంటాయి. ఇలాంటి పరిస్థితే సుడిగాలి సుధీర్ హీరోగా నటిస్తున్న గోట్ సినిమాకు ఎదురైంది. జబర్దస్ట్ ప్రోగ్రామ్‌తో పాపులారిటీని సొంతం చేసుకున్న సుధీర్ సాఫ్ట్‌వేర్ సుధీర్ సినిమాతో హీరోగా మారాడు. గాలోడు సినిమా హిట్ కావడం, ప్రొడ్యూసర్‌కు లాభాలు తెచ్చి పెట్టడంతో సుడిగాలి సుధీర్‌కు హీరోగా మంచి డిమాండ్ ఏర్పడింది. ఆ డిమాండ్‌ని దృష్టిలో పెట్టుకుని చంద్రశేఖర్ రెడ్డి మొగుళ్ల, బెక్కెం వేణుగోపాల్ గోట్ సినిమాకు శ్రీకారం చుట్టారు. సుడిగాలి సుధీర్ హీరో, తమిళ నటి దివ్యభారతి హీరోయిన్. %హాశ్రీంశీ =ఘుం% - రాజా సాబ్ జాతర నెక్స్ట్ లెవెల్ లో ఉంటుందట! నరేష్ కుప్పిలి దర్శకుడిగా సినిమా షూటింగ్ మొదలైంది. సాఫీగా సాగుతూ ఎండింగ్‌కు వచ్చే సమయానికి ముందే నిర్మాతలకు దర్శకుడికి మధ్య అభిప్రాయ బేధాలు తలెత్తాయట. దీంతో దర్శకుడు నరేష్ కుప్పిలి ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నాడట. ఆ తరువాత నిర్మాతలే సినిమాని పూర్తి చేసి నవంబర్‌లో రిలీజ్ చేయాలని ప్లాన్ చేసుకుంటున్నారని తెలిసింది. దీనికి సంబంధించిన ప్రమోషన్స్‌ని కూడా తాజాగా మొదలు పెట్టారు. వెండితెరపై 'ఐబొమ్మ' రవి కథ.. ఏం ప్లాన్ చేస్తున్నారు? అయితే ఈ ప్రమోషనల్ కంటెంట్‌పై దర్శకుడు నరేష్ కుప్పిలి సోషల్ మీడియా వేదికగా విమర్శలకు దిగడం, అందులో హీరోయిన్ దివ్యభారతిని చిలక అంటూ అవహేళనగా మాట్లాడం ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. దీనిపై హీరోయిన్ దివ్యభారతి తాజాగా సోషల్ మీడియా వేదిగా స్పందిస్తూ డైరెక్టర్‌పై ఘాటు వ్యాఖ్యలు చేయడం ఆసక్తికరంగా మారింది. సెట్‌లో దర్శకుడు తనతో ఎలా బిహేవ్ చేశాడో ఈ సందర్భంగా వివరిస్తూ దివ్యభారతి ఫైర్ అయింది. మార్కెట్‌లో కొత్త మోసాలు, ఇద్దరు హీరోయిన్స్ బలి...! స్త్రీలని చిలకా లేదా మరేదైనా పదంతో పిలవడం అనేది హానికాని జోక్ కాదు. ఇలాంటి వ్యవహారశైలి స్త్రీపై లోతుగా పాతుకుపోయిన ద్వేషాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ డైరెక్టర్ ఇలా ప్రవర్తించడం ఇదే మొదటి సారి కాదు. సెట్‌లో కూడా ఇదే తరహాలో వ్యవహరించాడు. పదే పదే స్త్రీలను అవమానిస్తూ తాను నమ్మిన కళకే ద్రోహం చేశాడు. ఇలాంటి మాటలు వింటూ హీరో మౌనంగా ఉండటం నాకు తీవ్ర నిరాశను కలిగించింది. ఇకపై స్త్రీలని గౌరవించని ప్రదేశాన్ని కానీ, పనిని కానీ తాను ఎంచుకోనని, అలాంటి వాటికి దూరంగా ఉంటానని ఒక మహిళగా, ఒక కళాకారిణిగా ప్రమాణం చేస్తున్నాను%-% అంటూ హీరోయిన్ దివ్యభారతి సోషల్ మీడియా వేదికగా పెట్టిన పోస్ట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. దీనిపై సుడిగాలి సుధీర్ ఎలా స్పందిస్తాడో చూడాలి.



# మార్కెట్‌లో కొత్త మోసాలు, ఇద్దరు హీరోయిన్స్ బలి...!



మారుతున్న టెక్నాలజీతో పాటు మోసాలు, నేరాలు సైతం మారుతూ వస్తున్నాయి. నేరగాళ్లు, మోసగాళ్లు కొత్త మార్గాలను అన్వేషిస్తున్నారు. అంది వచ్చిన టెక్నాలజీని ఉపయోగించుకుని మోసాలకు పాల్పడటం అనేది ఇప్పుడు ట్రెండ్‌గా మారింది. ఈ మధ్య కాలంలో సైబర్ క్రైమ్ ఏ స్థాయిలో జరుగుతుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. డిజిటల్ అరెస్ట్, ఆన్ లైన్ మోసాలు ఇలా చాలానే ఉన్నాయి. ఇప్పుడు కొత్తగా సెలబ్రిటీల పేర్లు చెప్పి మోసాలకు పాల్పడటం జరుగుతోంది. హీరోయిన్స్ ఫేస్ తో వాట్సప్ క్రియేట్ చేసి, కొందరిని సంప్రదించి వారి నుంచి డబ్బు లాగడం వంటివి చేస్తున్నారు. హీరోయిన్స్ ఫేస్ తో ఉంటే వెంటనే జనాలు కనెక్ట్ అవుతారు అనేది వారి అభిప్రాయం కావచ్చు అందుకే మోసగాళ్లు హీరోయిన్స్ ఫోటోలను డీపీలుగా పెట్టి చాటింగ్ చేయడం మొదలు పెట్టి, మెల్లగా మోసాలకు పాల్పడుతున్నారు. సుడిగాలి సుధీర్ డైరెక్టర్‌పై హీరోయిన్ ఘాటు కామెంట్స్! అదితి రావు హైదరి పేరుతో వాట్సప్... కొన్ని రోజుల క్రితం హీరోయిన్ అదితి రావు హైదరి సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టింది. ఆ పోస్ట్ లో తన పేరుతో మోసగాళ్లు వాట్సప్ క్రియేట్ చేసి చాటింగ్ చేస్తున్నారు, డబ్బులు వసూళ్లు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఫోటో షూట్ పేరుతో మోసం చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. వారి నుంచి జాగ్రత్తగా ఉండండి. నా పేరుతో ఉన్న ఈ అకౌంట్ ను నమ్మవద్దు. అసలు ఆ వాట్సప్ నెంబర్ నాది కాదు. ఇంకా మరెవ్వరైనా ఇలా తన పేరుతో అకౌంట్ క్రియేట్ చేసి, తెలియని నెంబర్ నుంచి మెసేజ్ చేస్తే తప్పకుండా జాగ్రత్తగా ఉండండి అంటూ తన ఫాలోవర్స్ తో పాటు అందరికీ సూచించింది. అదితి రావు హైదరి పేరుతో వాట్సప్ క్రియేట్ చేయడం మాత్రమే కాకుండా డీపీగానూ ఆమె ఫోటోను పెట్టడంతో చాలా మంది అప్పటికే మోసపోయినట్టు తెలుస్తోంది. అయితే ఎక్కడ కూడా ఫిర్యాదు నమోదు కాలేదని సమాచారం. రాజా సాబ్ జాతర నెక్స్ట్ లెవెల్ లో ఉంటుందట! శ్రియా సరన్ పేరుతో వాట్సప్... అదితి రావు హైదరి పేరుతో ఎలా అయితే వాట్సప్ అకౌంట్ క్రియేట్ చేసి మోసాలకు పాల్పడుతున్నారో అలాగే ఇప్పుడు సీనియర్ హీరోయిన్ శ్రియ సరన్ పేరుతోనూ వాట్సప్ క్రియేట్ చేసి ఫోటో షూట్స్ పేరుతో కొందరిని సంప్రదించడం జరిగిందట. ఫోటో షూట్స్ కోసం సంప్రదించినట్లు సంప్రదించి మెల్లగా డబ్బులు గుంజే ప్లాన్ చేశారు అనేది టాక్. శ్రియ సైతం ఇన్‌స్టాగ్రామ్‌లో తన పేరుతో ఉన్న వాట్సప్ స్క్రీన్ షాట్‌ను షేర్ చేసింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో వీరిద్దరు చేసిన పోస్ట్‌లు వైరల్ అవుతున్నాయి. అదే విధంగా మరికొందరు హీరోయిన్స్ పేర్లతో ఫేక్ అకౌంట్స్ క్రియేట్ చేసే అవకాశాలు ఉన్నాయి అంటూ వార్తలు వస్తున్నాయి. దాంతో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని ఇండస్ట్రీ వర్గాల వారు, పోలీస్ వర్గాల వారు ముందస్తుగా జనాలను హెచ్చరిస్తున్నారు. వెండితెరపై 'ఐబొమ్మ' రవి కథ.. ఏం ప్లాన్ చేస్తున్నారు? సైబర్ క్రైమ్ జాగ్రత్త... సెలబ్రిటీల పేరు పెట్టుకుని మోసాలకు పాల్పడటం కొత్తేం కాదు. కానీ ఇప్పుడు కొత్తగా ఇలా వాట్సప్ ద్వారా మోసాలకు పాల్పడటం అనేది కొత్తగా ఉందని, అందుకే జనాలు వెంటనే మోసపోయే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి అనేది పోలీసు వర్గాల మాట. ఆన్ లైన్ ద్వారా ఎవరైనా డబ్బులు అడిగితే వెంటనే స్పందించకుండా ఒకటికి రెండు సార్లు ఆలోచించాల్సిన అవసరం ఉందని సైబర్ క్రైమ్ పోలీసులు సూచిస్తున్నారు. పెరిగి పోతున్న సైబర్ క్రైమ్‌ల గురించి ఎప్పటికప్పుడు తెలుసుకోవడం ద్వారా మీరు మోసపోకుండా ఉంటారు. కనుక ఏదో సైబర్ క్రైమ్, ఎక్కడో జరిగింది అని కాకుండా ప్రతి విషయాన్ని తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. సైబర్ క్రైమ్ ఎన్ని విధాలుగా జరుగుతుంది, ఎన్ని రకాలుగా ఈ క్రైమ్ లు జరుగుతున్నాయి అనే విషయాలు తెలుసుకోవడం ద్వారా, మోసగాళ్ల బుట్టలో మీరు పడకుండా ఉంటారు.